

నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 31-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 03 రూ॥ 6.00


# బాధితులకు బకాయిలు చెల్లించాల్సిందే!




## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- అయినా అధికారులు, చిట్ కంపెనీలు వెతుకుతున్న పక్క దారులు.
- మంత్రి పొంగులేటికి తప్పుడు సమాచారాలతో కంపెనీలకు అధికారుల సహకారం.
- చీట్ చేస్తాం చిట్ కట్టండి! –జీవోలను కూడా అనువుగా మార్చుకుంటాం!
- పేదలకు మేలుచేసే జీవోను కూడా మా మేలుకు వాడుకుంటాం.
- బాధితుల పేరుతో కూడా మేమే సొమ్ము చేసుకుంటాం.



» మోసం చేసిన చిట్ కంపెనీల ఆస్తులు జప్తు చేయాల్సిందే.

» అవసరమైతే ఆ కంపెనీల ఆస్తులమ్మి చెల్లించండి.

» అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- బాధితులకు ఉత్త చేతులు చూపిస్తాం.
- నాయకుల చల్లని చూపులు, అధికారుల సంతకాలు మాకే సొంతం.
- మంత్రి చెప్పినా వినం.. యంత్రాంగం మాకు దాసోహం!
- మాటలతో నమ్మిస్తాం.. పేదల కష్టం దోచుకుంటాం.
- అహర్నిశలు కష్టపడండి.. మా జల్సాలకు దాచుకోండి.
- జనం సొమ్ము కమ్మగా తింటాం.. దివాళా తీశామని చెప్పి శట్టర్ మూసేస్తాం.
- అమాయకుల పెట్టుబడితో ఆనందంగా బతుకుతాం సొమ్ములు పెట్టండి.
- చిట్ కు చీట్ తేడా చిన్నది.. మోసం చాలా పెద్దది!
- నమ్మించి చిట్ వేయిస్తారు..చీట్ చేయడానికి వెనుకాడరు.
- తెలంగాణ లో చిట్ కంపెనీల నయా మోసం.
- ప్రజలనే కాదు, ప్రభుత్వాన్ని కూడా మోసం చేస్తున్నారు.
- ప్రభుత్వ ఆదేశాలను యదేచ్ఛగా ఉల్లంగిస్తున్నారు.
- ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు.
- అధికారుల అండ దండలతో జనాన్ని నిండా ముంచేస్తున్నారు.
- అమాయకుల జీవితాలను ఆగం చేస్తున్నారు.
- చిట్టీలు కట్టిన పాపానికి వారి జీవితాలలో నిప్పులు పోస్తున్నారు.
- పేదల జీవితాలతో అటలాడుకుంటున్నారు.
- అమాయకుల జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నారు.
- నమ్మించి నట్టేట ముంచుతున్నారు.
- అధికారుల అండ దండలతో తిమ్మిని బమ్మిని చేస్తున్నారు.
- ప్రభుత్వ ఆదేశాల అమలులో కూడా తీవ్ర అన్యాయం చేస్తున్నారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ప్రజల సొమ్ముంటే అలుసైపోయింది. వారి సొమ్ము దిగమింగడం చిట్ కంపనీలకు అలవాటైపోయింది. ప్రజలను నమ్మించడం, వారి చేత చిట్టీలు కట్టించుకోవడం మోసం చేయడం పరిపాటిగా మారింది. అక్కడా ఇక్కడా అని తేడా లేకుండా తెలంగాణలో అన్ని జిల్లాలో దుర్మార్గపు వ్యాపారం కొన్ని దశాబ్దాలుగా సాగుతోంది. ప్రజల అమాయకత్వం, వారి ఆశలను సొమ్ము చేసుకోవడం చిట్ కంపనీలకు అలవాటుగా మారింది. అడిగే వారు లేరు. నిలదీసే వారు లేరు. అన్యాయం అని ఎలుగెత్తేవారు లేరు. చట్టం పట్టించుకోదు. నాయకులు కనికరం చూపరు. మోసపోయిన ప్రజల పక్షాన ఎవరూ మాట్లాడరు. అయ్యోపాపం అని కూడా అనేవారు లేక చిట్ కట్టిన ప్రజలు అరిగోస పడుతున్నారు. కొన్ని దశాబ్ధాలుగా చిట్ కంపనీలు చేస్తున్న మోసాలను గత పాలకులు ఎవరూ అరికట్టలేదు. బాదితుల పక్షాన నిలవలేదు. వారి న్యాయం చేయాలన్న ఆలోచన చేయలేదు. చిట్ బాదితులు పడుతున్న వేధన అర్ధం చేసుకోలేదు. వారి గోసను చూసే తీరిక చేసుకోలేదు. దాంతో చిట్ కంపనీల దగా వ్యాపారం కోట్లకు నిర్వాహకులకు వరమైపోయింది. బాధితులకు శాపమైపోయింది. ఇలా సాగుతున్న మోసానికి మొదటిసారి అడ్డుకట్ట వేసిన ఘనత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి దక్కింది. కాని ఏం లాభం కొందరు అదికారులు, చిట్ వ్యాపారులతో చేతులు కలిపి మంత్రి ఆదేశాలను కూడా పక్కదారి పట్టిస్తున్నారు. అసలు నిజాలు దాచి మంత్రి పొంగులేటిని కూడా మోసం చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారి మంత్రి పొంగులేటి బాధితుల పక్షాన నిలిచి, వారి న్యాయం జరగాలని కోరుకున్నారు. రంగంలోకి దిగి చిట్ కంపనీల మోసాలపై దృష్టిపెట్టారు. వారి మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు బృహత్తరమైన జీవో తెచ్చారు. అయినా అదికారుల్లో కదలిక పెద్దగా రాలేదు. చిట్ కంపనీలకు భయం కలగడం లేదు. శత కోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలన్నట్లు మంత్రి ఆదేశాలను కూడా ఇంకా తుంగలో తొక్కుతున్నారు. ఎట్టిపరిస్ధితుల్లో ఒక్క బాదితుడు కూడా మళ్లీ కన్నీళ్లు పెట్టుకోవద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆలోచించారు. అనుకున్నదే తడువుగా జీవో జారీ చేశారు. బాదితుల కళ్లలో ఇంత కాలానికైనా ఆనందం చూడాలనుకున్నారు. వారు చెల్లించిన సొమ్మును వారికి దక్కేలా చేయాలనుకున్నారు. ప్రభుత్వం తరుపున జీవో జారీ చేశారు. ఆ జీవోను కూడా చిట్ కంపనీలు వారికి అనువుగా మార్చుకుంటుంటున్నారంటే ఎంత తెలివి మీరిపోయారో అర్ధం చేసుకోవచ్చు. ప్రజల నుంచి చిట్ పేరుతో సొమ్మును సేకరించిన ప్రతి చిట్ కంపనీ ఆస్థులను జప్తు చేసైనా సరే వారికి ప్రతి రూపాయి చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆ జీవో ఏ ఒక్క కంపనీకో, ఏ ఒక్క జిల్లాకో పరిమితమైంది కాదు. కాని అదికారులు అతి తెలివిగా ఆ జీవోను అమలు చేయడంలో సరికొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. జీవో అమలుకు తూట్లు పొడుతున్నారు. అసలైన బాదితులకు అందాల్సిన సొమ్మును కంపనీలకు చెందిన వ్యక్తుల పేరు మీద చెక్కులు తీసుకుంటున్నారు. తమ వ్యక్తులనే బాదితులుగా చూపిస్తున్నారు. వారికి సొమ్ము చెల్లించినట్లు లెక్కలు చెబుతున్నారు. అసలైన బాధితులను మళ్లీ, మళ్లీ మోసం చేస్తూనే వున్నారు. అంటే ప్రభుత్వం నేరుగా జీవో జారీ చేసినా దానిని పక్కదారి పట్టించడంలో అదికారులు కీలక పాత్ర పోషిస్తున్నారు. చిట్ కంపనీలకు నేరుగానే మేలు చేస్తున్నారు. వరంగల్ జిల్లాలోని కనకదుర్గ చిట్ కంపనీ నుంచి లబ్దిదారులకు చెక్కులు చెల్లించే విషయం అన్ని జిల్లాలకు పాకింది. దాంతో అన్ని జిల్లాలో వున్న బాదితులంతా వెలుగులోకి వచ్చారు. తమకు న్యాయం జరగాలని రోడ్డెక్కారు. అటు కంపనీల చుట్టూ, ఇటు అదికారుల చుట్టూ తిరుగుతున్నారు. దాంతో ఆ శాఖకు చెందిన ఉన్నతాదికారులు మరో రకమైన ఎత్తు వేశారు. అన్ని జిల్లాకు చెందిన బాదితుల లిస్టును కూడా మళ్లీ వరంగల్ జిల్లాకు చేరవేసేలా శాఖ నుంచి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఇతర జిల్లాల అదికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రజలు వారి వద్దకు వెళ్లి మొర పెట్టుకుంటున్నారు. బాదితులకు సమాదానాలు చెప్పలేక ఇతర జిల్లాల అదికారులు నానా అవస్ధలు పడుతున్నారు. ఈ జిల్లాలో చెల్లించిన సొమ్ము కోసం వరంగల్ జిల్లాకు ఎందుకు వెళ్లాలని ఆయా జిల్లాల అదికారులను ప్రజలు నిలదీస్తున్నారు. పై నుంచి వున్న ఆదేశాలని బాదితులకు చెప్పలేక, వారిని వారించలేక ఇతర జిల్లాల అదికారులు నానా తంటాలు పడుతున్నారు. అయినా ఏ జిల్లాలో మోసపోయిన బాదితులకు ఆ జిల్లాలోనే న్యాయం జరగడం పరిపాటి. కాని ఇతర జిల్లాలకు వెళ్లి అక్కడ వారి గోడును చెప్పుకునేలా ఉన్నతాదికారులు తీసుకున్న నిర్ణయం అందిరికీ విస్మయం కలిగిస్తోంది. ఈ విషయం మంత్రి పొంగులేటి వరకు వెళ్లకుండా అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. మూడు జిల్లాలకు చెందిన ఓ డిఐజి పర్యవేక్షురాలిగా నిర్ణయించారు. అసలు ఒక్క డిఐజీని ముప్పై మూడు జిల్లాల పర్యవేక్షణ ఎలా సాద్యమౌతుంది? వరంగల్ జిల్లాలోనే అసలు పూర్తి స్ధాయి డిఆర్ లేడు. వరంగల్ జిల్లా డిఆర్‌గా కరీంనగర్ డిఆర్ అదనపు బాధ్యతలు వహిస్తున్నారు. ఆ డిఆర్ ఆద్వర్యంలో చెక్కుల పంపణీ చేయించడం అంటేనే పారదర్శకతను పాతర పెట్టడమే అవుతుంది. అదికారులు చాలా తెలివిగా అటు మంత్రిగారి ఆదేశాలను పక్కాగా అమలు చేస్తున్నట్లు కనిపించినా, లోగుట్టును బైటకు పొక్కకుండా చూసుకుంటున్నారు. ఇతర జిల్లాల డిఆర్‌లకు పెద్ద తలనొప్పిని తెచ్చిపెడుతున్నారు. ఇతర జిల్లాల డిఆర్ నుంచి అందాల్సిన చెక్కులు, వరంగల్ ఇన్‌చార్జి నుంచి అందించడమంటేనే అసలైన మోసం దాగి వుంది. ప్రజలను, ప్రభుత్వాన్ని , సాక్ష్యాత్తు మంత్రిని కూడా ఇలా కూడా మోసం చేయగల సమర్ధులు వ్యవస్ధలో వున్నారని తెలిపోయింది. ప్రభుత్వ ఆదేశాలను పక్కాగా అమలు చేయాల్సిన అదికారులు, చిట్ కంపనీలకు తొత్తులుగా మారిపోవడం వల్ల ఇక బాదితులకు న్యాయం ఎలా జరుగుతుంది? పోనీ అన్ని జిల్లాల అదికారులను బాగస్వాములను చేసి, బాదితులకు న్యాయం చేసేలా ఆదేశాలున్నాయా? అంటే అదీ లేదు. ముప్పై మూడు జిల్లాల బాధితుల సమస్యల పరిష్కారం ఒక్క డిఐజీ చేతుల్లో పెట్టడమేమటి? ఆ డిఐజీగా వున్న మూడు జిల్లాలో ఒక్క వరంగల్ జిల్లా ఇన్‌చార్జి డిఆర్ కనుసన్నల్లోనే చెక్కుల పంపణీ కార్యక్రమం జరగడమేమిటి? ఇదేమీ అంతు పట్టని రహస్యం కాదు. కాని బాదితులు అంత దూరం వెళ్లలేక, న్యాయం కోసం రొడ్డెక్కలేక రోదించడం తప్ప ఏం చేయలేరు. పదే పదే పది సార్లు వరంగల్ వెల్లలేరు. పది సార్లు తిరిగినా తమ ఖర్మ ఇంతేనని సరిపెట్టుకుంటారు. ఇదే సమయంలో కంపనీలకు చెందిన వ్యక్తుల పేరు మీద డిపాజిట్ సొమ్మును దోచుకునేందుకు మార్గం పడుతుంది. అలా వరంగల్ జిల్లాలోనే ఒక్క కనకదుర్గ చిట్ కంపనీలోనే కొన్ని వందల మంది బాదితులున్నారు. వారికి అందాల్సిన సొమ్మును ఓ నలుగురికి అందించి, మిగతావన్నీ తమ వ్యక్తుల పేరుతో చెక్కులు జారీ చేసుకున్న వైనం కూడా కనిపిస్తోంది. వరంగల్ జిల్లా కేంద్రంగా వున్న అనేక కంపనీలు, అన్ని జిల్లాల్లోనూ, ఇతర రాష్ట్రాలలోనూ కూడా కంపెనీలు పెట్టాయి. అలా అంతటా చిట్ వ్యాపారాలు మొదలు పెట్టడం, దివాళా తీశామని బోర్డులు తిప్పేయడం పరిపాటిగా మారింది. ప్రజలను ప్రజల సొమ్ముతో మోసం చేయడమే వ్యాపారమైపోయింది. గత పదేళ్ల కాలంలో ఈ మాత్రమైనా న్యాయం జరిగేందుకు ఒక అడుగు ముందుకు పడలేదు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చూపిన చొరవ మూలంగా ఆ అడుగు పడింది. ఆ అడుగును కూడా సక్రమంగా అమలు చేయకుండా, మంత్రి దృష్టికి ఎలాంటి వార్త వెళ్లకుండా అదికారులు జాగ్రత్తపడుతున్నారు. బాదితులు తమ సొమ్మును తీసుకునేందుకు వీలు కల్పిస్తున్నట్లు ఓ చిన్న ప్రకటన డిఆర్‌లు జారీ చేసి, చేతులు దులుపుకున్నారు. ఆ ప్రకటన ద్వారా కంపనీల డిపాజిట్ సొమ్మును కూడా అప్పనంగా మళ్లీ కంపనీలకు చెందిన వ్యక్తులకు జారీ చేసి మమ అనిపిస్తున్నారు. దీనిపై మంత్రి మరోసారి దృష్టిపెడితే అదికారుల అసలు బాగోతం, కంపనీల గుట్టు మరోసారి రట్టవుతుంది. బాధితులకు మరింత న్యాయం జరిగనట్లౌవుంది.



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 31-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 03 రూ॥ 6.00



22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తల నిజరూపం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

ND 22 ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



22ND ANNIVERSARY

నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

Scan QR to hear and read this news in our Netidhatri

మంగళవారం 31-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 03 రూ॥ 6.00




# Amitshah: The Modern -Day chanakya




- A leader tempered and toughened by setbacks
- An unrivalled genius in the art of election management
- Possessing strategic expertise honed alongside Modi in their home state of Gujarat
- A committed leader who strove relentlessly, every single moment, to bring the party to power at the Centre
- A most trusted and loyal confidant of Prime Minister Narendra Modi









- A leader who rose to an indomitable stature, even after being exiled from Gujarat due to political vendetta
- Shah utilized his time away from Gujarat to cultivate a deep understanding of Uttar Pradesh
- Consequently, the BJP achieved a resounding victory in Uttar Pradesh
- Played a pivotal role in the abrogation of Article 370
- Actively engaged in the task of cleansing the political system of the impurities accumulated during the Congress era

HYDERABAD, NETIDHAHRI:

Amit Anilchandra Shah, who represents the Gandhinagar parliamentary constituency in Gujarat in the Lok Sabha, has been serving as the country's 32nd Home Minister since 2019. Furthermore, since July 2021, he has also served as the nation's first Minister of Cooperation. From 2014 to 2020, he served as the 10th National President of the Bharatiya Janata Party (BJP). Additionally, he has continued to serve as the Chairman of the National Democratic Alliance (NDA) since 2014. He was elected to the Rajya Sabha during the period between 2017 and 2019. He is not only the BJP's chief strategist but also a very close associate of Prime Minister Narendra Modi. He was elected to the Gujarat Legislative Assembly from the Sarkhej constituency between 1997 and 2012, and subsequently from the Naranpura seat between 2012 and 2017. From 2002 to 2012, he served as the Minister of State for Home, Law and Judiciary, Prisons, Border Security, Civil Defence, Excise, Home Guards, Transport, Prohibition Enforcement, Village Defence Force, Police Housing, and Legislative and Parliamentary Affairs in the cabinet of the then Chief Minister, Narendra Modi. During his student days, he was an active member of the ABVP. Having risen to a prominent position within the ABVP by the age of 18, he joined the BJP in 1987. In the 2014 Lok Sabha elections, he was appointed as the BJP's 'in-charge' for the state of Uttar Pradesh—a region considered the most politically crucial in the country. In these elections, the BJP achieved a resounding victory by winning 73 out of the total 80 seats, a feat that stood as a testament to Amit Shah's strategic acumen. Following this success, he was appointed as the party's National President. Although he steered the party to victory in the elections held in Maharashtra, Haryana, Jammu & Kashmir, Jharkhand, and Assam during his first two years in office, the party failed to come to power in Delhi and Bihar in the elections held in 2015. In the 2017 Assembly elections, he successfully led the party to power in the states of Uttar Pradesh, Uttarakhand, Gujarat, and Manipur. However, in the Punjab elections held that same year, the Akali Dal–BJP alliance lost power. In the 2018 Assembly elections, the party suffered defeats in the states of Chhattisgarh, Rajasthan, and Madhya Pradesh, thereby being relegated to the position of the opposition.

Amit Shah was born on October 22, 1964, in Mumbai, into a Gujarati Hindu Baniya family. His great-grandfather served as the Nagar Shreshti (chief merchant) of the town of Mansa. Currently, Mansa is a municipality located in the Gandhinagar district; however, in those days, it existed as the Mansa princely state. Mansa was a prominent town within this princely state, which was ruled by the Rajputs. Amit Shah's father was a businessman hailing from the town of Mansa; he owned a business dealing in PVC pipes. The town of Mansa was also referred to as Mehsana. It was here that Amit Shah completed his school education; subsequently, in Ahmedabad, he earned a Bachelor's degree in Biochemistry from the C.U. Shah Science College and assisted his father in his business. Later, he worked as a stockbroker and served in cooperative banks. Amit Shah's wife is named Sonal Shah. The couple has a son named Jay Shah. Amit Shah has six sisters, two of whom currently reside in Chicago. On June 8, 2010, Amit Shah's mother passed away following an illness.

From his childhood, he actively participated in the activities of the Rashtriya Swayamsevak Sangh (RSS). Even at a very young age, he regularly and actively attended Shakha (branch) programs held in his neighborhood. During his days as a degree student in Ahmedabad, in 1982, he became an RSS Swayamsevak (volunteer). At that time, the current Prime Minister, Narendra Modi, was serving as an RSS Pracharak (full-time worker) in the city, in charge of youth activities. From that point on, Narendra Modi became well-acquainted with him. Subsequently, acting on Modi's suggestion, he joined the Akhil Bharatiya Vidyarthi Parishad (ABVP)—the student wing of the RSS—in 1983. Eventually, in 1987, he formally took up membership in the Bharatiya Janata Party (BJP). Interestingly, it is noteworthy that Narendra Modi himself joined the BJP just one year after he did. Later, he joined the Bharatiya Janata Yuva Morcha (BJYM)—the youth wing of the BJP—as a grassroots worker. Rising through the organizational hierarchy of the BJYM, he progressed from the Taluka (block) level all the way to the state level, eventually attaining the ranks of General Secretary and Vice President. His exceptional skills in poll management exposed during the 1991 Lok Sabha elections, when senior BJP leader Lal Krishna Advani contested the polls.

In 1995, the BJP formed a government in Gujarat for the very first time, with Keshubhai Patel assuming the office of Chief Minister. At that juncture, the rural areas of Gujarat were considered an impregnable stronghold for the Congress party. To dismantle this dominance, Narendra Modi and Amit Shah devised a strategic plan: they encouraged influential second-tier leaders in every village to join the BJP. Through this approach, they successfully established a network comprising 8,000 highly influential rural leaders. Adopting this very strategy, he built strong leadership within the state's cooperative societies as well. In 1999, Amit Shah was elected as the Chairman of the Ahmedabad District Cooperative Bank—the largest of its kind in the country. He transformed the bank, which was operating at a loss of ¹ 36 crores at the time, into a profit-making entity earning ¹ 27 crores within a mere one-year span. By 2014, the bank's profits had soared to approximately ¹ 250 crores. In 2009, Amit Shah became the Vice-President of the Gujarat Cricket Association, while Modi served as its President. After Modi became Prime Minister in 2014, Shah assumed the presidency of the organization. Around 1990, during the time when Modi served as the General Secretary of the party's state unit, he exerted a profound influence on Amit Shah. Modi persuaded Chief Minister Keshubhai Patel to appoint Shah as the Chairman of the Gujarat State Financial Corporation. Subsequently, however, party leaders—such as Shankersinh Vaghela—complained to the central leadership that Modi was interfering excessively in government affairs; consequently, he was summoned to Delhi. During the period from 1995 to 2001, while Modi was working in Delhi, Shah served as his most trusted confidant in Gujarat. In 1997, through his lobbying efforts, Modi secured an election ticket for Shah to contest the by-election for the Sarkhej Assembly constituency in Gujarat. Shah won this election, thereby entering the Legislative Assembly for the first time. He successfully retained this seat in the subsequent elections held in 1998.

Facing the stigma of ineffective leadership, the party's central command removed Keshubhai Patel from the post of Chief Minister of Gujarat in 2001 and appointed Narendra Modi in his place. In the years that followed, the Modi-Shah duo systematically eliminated their political rivals. During the 12 years that Modi served as the Chief Minister of Gujarat, Amit Shah emerged as the most powerful leader in the state. Shah gained recognition as the youngest individual to hold multiple ministerial portfolios within the Modi administration. Notably, at one point, he managed as many as 12 portfolios simultaneously. Shah played a pivotal role in ensuring that the Modi government introduced the Gujarat Freedom of Religion Bill. Following the enactment of this bill, religious conversions within the state were effectively curbed. In July 2010, he was arrested in connection with the Sohrabuddin encounter case. By that time, he had risen to the stature of a formidable contender for the Chief Minister's post. It must be said that this arrest dealt a severe blow to his political career. Three months after his arrest—on October 29, 2010—the High Court granted him bail. The very next day, Justice Aftab Alam entertained a petition and ordered Amit Shah's externment from Gujarat. Consequently, between 2010 and 2012, Amit Shah was compelled to remain outside Gujarat. During this two-year period, he lived with his wife in a room at the Gujarat Bhavan in Delhi. Finally, in September 2012, the Supreme Court granted him bail, paving the way for his return to Gujarat. That same year, he contested and won the election from the Naranpura Assembly constituency. By then, the Sarkhej constituency had been abolished due to delimitation. In 2014, he was exonerated from the Sohrabuddin encounter case after a CBI court delivered a verdict clarifying that there was no evidence to suggest his involvement.

Following Modi's rise to the Prime Ministership, Amit Shah garnered immense fame and recognition in national politics. In particular, his expertise in "poll management" during elections earned him the moniker of the "Modern-day Chanakya." Under his tenure as the party's National President, the BJP crossed the milestone of 100 million memberships. His strategic acumen played a pivotal role in the BJP's victory in the 2019 general elections. Out of a total of 543 Lok Sabha constituencies, he personally campaigned in 312! He conducted a total of 18 roadshows, 161 public rallies, and 1,500 BJP meetings. As the Home Minister, he successfully introduced and secured the passage of several key bills in both Houses of Parliament—including the abrogation of Article 370 (which granted special status to Jammu and Kashmir), the National Register of Citizens (NRC), the Citizenship Amendment Act (CAA) of 2019, and the Criminal Procedure (Identification) Bill of 2022. In a sense, Amit Shah is indeed the "Modern-day Chanakya" who turned the seemingly impossible into reality!



నిష్పాక్షికమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 31-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 03 రూ॥ 6.00



# ఆధునిక చాణిక్యుడు

# అమిత్‌షా

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- ఎదురుదెబ్బలు తిని రాటుతేలిన నేత
- ఎన్నికల మేనేజ్‌మెంట్ స్కిల్‌లో తిరుగులేని ధీశాలి
- కలిసొచ్చిన గుజరాత్‌లో మోదీతో కలిసి అమలు చేసిన వ్యూహానుభవం
- కేంద్రంలో పార్టీని అధికారంలోకి తేవడానికి అనుక్షణం తపించిన నిబద్ధ నేత
- ప్రధాని నరేంద్ర మోదీకి అత్యంత విశ్వాసపాత్రుడు
- కక్ష కట్టి గుజరాత్‌నుంచి బహిష్కరించినా, తిరుగులేని నేతగా ఎదిగిన వైనం
- గుజరాత్‌లో లేనప్పుడు ఉత్తరప్రదేశ్‌పై అవగాహన పెంచుకున్న షా











- ఫలితంగా యుపీలో బీజేపీ విజయభేరి
- 370 అధికరణాన్ని తొలగించడంలో అమేయ పాత్ర పోషణ
- కాంగ్రెస్ వల్ల పేరుకున్న మకిలిని తొలగించే పనిలో క్రియాశీలకం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
గుజరాత్‌లోని గాంధీనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఆయన లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిసున్న అమిత్ అలీచంద్ర షా 2019 నుంచి దేశానికి 32వ హెూం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నా రు. అంతేకాకుండా 2021 జులై నుంచి తొలి సహకారశాఖ మంత్రిగా కూడా పనిచేస్తున్నారు. 2014 నుంచి 2020 వరకు భారతీయ జన తాపార్టీ పదవ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతేకాదు 2014 నుంచి నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్‌కు ఛైర్మన్‌గా కొనసాగారు. 2017-2019 మధ్యకాలంలో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన బీజేపీకి ప్రధాన వ్యూహకర్త మాత్రమే కాదు, ప్రధాని నరేంద్రమోదీకి అత్యంత సన్నిహితులు. 1997-2012 వరకు గుజరాత్‌లోని సర్ఖేజ్ నియోజకవర్గం నుంచి, 2012-17 మధ్యకాలంలో నారన్‌పుర స్థానంనుంచి గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2002 నుంచి 2012 వరకు అప్పటి ముఖ్యమంత్రి నరేంద్రమోదీ మంత్రివర్గంలో హెూం, న్యాయశాఖ, జైల్లు, సరిహద్దు భద్రత, పౌరరక్షణ, ఎక్సైజ్, హెూంగార్డ్స్, రవాణా, మద్యనిషేధ అమలు, గ్రామపరిరక్షక దళం, పోలీసు గృహనిర్మాణం, శాసన మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రిగా బాధ్యతలు నిర్వ ర్తించారు. విద్యార్థిదశలో ఏబీవీపీ సభ్యుడిగా కొనసాగారు. 18వ ఏటనే ఏబీవీపీలో ఒక స్థాయికిచేరుకున్న ఆయన 1987లో బీజేపీలో చేరారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో దేశంలో అత్యంత కీలకమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి బీజేపీఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 80 స్థానాల్లో 73 సీట్లను బీజేపీ గెలుచుకొని అప్రతిహత విజయాన్ని నమోదుచేసి, అమిత్ షా చాణక్యానికి గుర్తుగా నిలిచింది. దీంతో ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఆయన తన తొలి రెండేళ్ల పదవీకాలంలో మహారాష్ట్ర, హర్యానా, జమ్మూకశ్మీర్, జార్ఖండ్, అ స్సాం ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించినా, 2015లో జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ, బిహార్ లో మాత్రం పార్టీ అధికారంలోకి రాలేకపోయింది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్, ఉత్త రాఖండ్, గుజరాత్, మణిపూర్ రాష్ట్రాలో పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. అదే ఏడాది జరిగిన పంజాబ్ ఎన్నికల్లో అకాలీదళ్-బీజేపీ అలయన్స్ అధికారాన్ని కోల్పోయింది. 2018 అ సెంబ్లీ ఎన్నికల్లో పార్టీ చత్తీస్‌గడ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఓటమిపాలై విపక్ష స్థానానికి పరిమితమైంది.

1964, అక్టోబర్ 22న ముంబయిలో గుజరాతీ హిందూ బనియా కుటుంబంలో అమిత్ షా జ న్మించారు. ఆయన ముత్తాత మానస నగర శ్రేష్టిగా వుండేవారు. గాంధీనగర్ జిల్లాలో ప్రస్తుతం ఇదొక మున్సిపాలిటీ. అప్పట్లో మనస సంస్థానంగా వుండేది. ఈ సంస్థానంలో మానస ఒక ప్ర ముఖ పట్టణం. దీన్ని రాజ్‌పుత్‌లు పాలించారు. అమిత్ షా తండ్రి మానస పట్టణానికి చెందిన ఒక వ్యాపారి. ఆయనకు పీవీసీ పైప్‌ల వ్యాపారం వుండేది. మానసనే మేహసాన అని కూడా వ్యవహరించేవారు. ఇక్కడే అమిత్ షా పాఠశాల విద్యను పూర్తిచేసి తర్వాత అహమ్మదాబాద్‌లో ఆ యన సీయూ షా సైన్స్ కాలేజీలో బయో కెమిస్ట్రీలో బ్యాచ్‌లర్ డిగ్రీ పూర్తిచేసి, తండ్రి వ్యాపారంలో సహాయంగా వుండేవారు. తర్వాత ఆయన స్టాక్ బ్రోకర్‌గా, కోఆపరేటివ్ బ్యాంక్స్‌లో పనిచేశారు. అమిత్ షా భార్యపేరు సోనాల్ షా. ఈ దంపతులకు జయ్ షా కుమారుడు. అమిత్ షాకు ఆరుగురు అక్కచెలెళ్లుండగా వీరిలో ఇద్దరు చికాగోలో నివిసిస్తున్నారు. 2010, జూన్ 8న అమిత్ షా తల్లి అనారోగ్యంతో కన్నుమూసారు.

చిన్నతనం నుంచే ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గనేవారు. పిన్నవయ స్సులోనే ఇరుగుపొరుగు ప్రాంతాల్లో శాఖ కార్యక్రమాలకు చురుగ్గా హాజరయ్యేవారు. అహమ్మదాబాద్‌లో డిగ్రీ చదువుకునే రోజుల నాటికి ఆయన 1982లో ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్‌గా మా రారు. అప్పట్లో ప్రస్తుత ప్రధాని మోదీ ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా నగరంలో యూత్ కార్యకలాపాలకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తుండేవారు. అప్పటినుంచి నరేంద్రమోదీ ఈయనకు బాగా పరిచయమయ్యారు. తర్వాత మోదీ సూచన మేరకు 1983లో ఆయన అఖిలభారత విద్యార్థి పరిషత్ (ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం)లో చేరారు. చివరకు 1987లో భారతీయ జనతాపార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. విచిత్రమేంటంటే ఈయన చేరిన ఏడాదికి నరేంద్రమోదీ బీజేపీలో సభ్య త్వం తీసుకోవడం విశేషం. తర్వాత బీజేపీ యువజన విభాగం భారతీయ జనతా యువమోర్చా లో కార్యకర్తగా చేరారు. బీజేవైఎం అధికార క్రమంలో ఆయన తాలూకా స్థాయి నుంచి రాష్ట్రస్థా యిలో జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారు. 1991లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వరిష్ట నేత లాల్‌కృష్ణ అద్వానీ పోటీచేసినప్పుడు, అమిత్‌షాలోని పోల్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం బయటపడింది.

1995లో మొట్టమొదటిసారి గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటై కేశూభాయ్ పటేల్ ముఖ్య మంత్రి అయ్యారు. అప్పట్లో కాంగ్రెస్‌కు గుజరాత్ గ్రామీణ ప్రాంతాలు పెట్టని కోటగా వుండేవి. దీన్ని దెబ్బకొట్టడానికి నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఒక ప్రణాళిక రూపొందించి, ప్రతి గ్రామంలో రెండోస్థాయి పలుకుబడి నాయకుడిని బీజేపీలో చేరేలా ప్రోత్సహించారు. ఆవిధంగా 8వేల అ త్యంత పలుకుబడి కలిగిన గ్రామీణ నాయకత్వ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయగలిగారు. ఇదే వ్యూ హాన్ని అనుసరించి రాష్ట్ర సహకారసంఘాల్లో కూడా బలమైన నాయకత్వాన్ని నిర్మించారు. 1999లో అమిత్‌షా దేశంలోనే అతిపెద్ద అహమ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంక్ అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. అప్పటికి రూ.36కోట్ల నష్టంతో నడుస్తున్న బ్యాంక్‌ను కేవలం ఏడాది కాలంలోనే రూ. 27 కోట్ల లాభాన్ని ఆర్జించే స్థాయికి తీసుకెళ్లారు. 2014 నాటికి బ్యాంక్ ఏకంగా సుమారు రూ.250 కోట్ల లాభాల్లో వుంది. 2009లో అమిత్ షా గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ వైస్-ప్రెసిడెంట్ అయ్యారు. దీనికి మోదీ ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు. 2014లో మోదీ ప్రధాని అయ్యాక, షా ఈ సంస్థకు ప్రెసిడెంట్ అయ్యారు.

1990 ప్రాంతంలో పార్టీ రాష్ట్రశాఖకు మోదీ జనరల్ సెక్రటరీగా వున్నకాలంలో, అమిత్ షాపై అత్యధిక ప్రభావాన్ని కలిగించారు. మోదీ ముఖ్యమంత్రి కేశూభాయ్ పటేల్‌ను ఒప్పించి గుజరాత్ స్టేట్ ఫై నాన్సియల్ కార్పొరేషన్‌కు షాను ఛైర్మన్‌గా ఎంపిక చేయించారు. తర్వాత శంకర్‌సింగ్ వాఘేలా వంటి పార్టీ నాయకులు, మోదీకి ప్రభుత్వంలో ఎక్కువగా వేలుపెడుతున్నారంటూ అధినాయకత్వానికి ఫిర్యాదు చేయడంతో, ఆయన్ను ఢిల్లీకి పిలిపించారు. 1995-2001 మధ్యకాలంలో మోదీ ఢిల్లీలో పనిచేసినప్పుడు, షా ఆయనకు గుజరాత్‌లో అత్యంత నమ్మకస్తుడిగా వ్యవహ రించారు. 1997లో మోదీ లాబీయిజం చేసి గుజరాత్ షేర్ఖెజ్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల్లో టిక్కెట్ ఇప్పించారు. ఈ ఎన్నికల్లో షా గెలిచి మొదటిసారి అంసెంబ్లీ గడప తొక్కారు. మళ్లీ 1998 ఎన్నికల్లో ఈ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

అసమర్థ నాయకత్వమన్న అపప్రథ రావడంతో 2001లో పార్టీ అధిష్టానం గుజరాత్ ముఖ్యమం త్రి పదవినుంచి కేశూభాయ్ పటేల్‌ను తప్పించి నరేంద్రమోదీని ముఖ్యమంత్రిగా పంపింది. త ర్వాతి కాలంలో మోదీ, షా ద్వయం తమ ప్రత్యర్థులను క్రమంగా అడ్డు తొలగించుకుంటూ వ చ్చారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ పనిచేసిన 12ఏళ్ల కాలంలో అమిత్ షా గుజరాత్‌లో అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారు. మోదీ ప్రభుత్వంలో అనేక మంత్రిపదవులను పొందిన అతి పిన్నవయస్కుడిగా షా గుర్తింపు పొందారు. ఒకదశలో ఆయన 12 పోర్ట్‌పోలియోలను నిర్వహించడం విశేషం. గుజరాత్ ఫ్రీడమ్ ఆఫ్ రిలిజియస్ బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టేలా షా కృషిచేశారు. ఈ బిల్లు అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మతమార్పిడులకు అడ్డుకట్టపడింది. 2010 జులైలో సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో అరెస్టయ్యారు. అప్పటికి ఆయన ము ఖ్యమంత్రి పదవికి గట్టిపోటీదారు స్థాయికి ఎదిగారు. ఈ అరెస్ట్ ఆయన రాజకీయ జీవితాన్ని దెబ్బతీసిందనే చెప్పాలి. అరెస్టయిన మూడు నెలల తర్వాత 2010 అక్టోబర్ 29న హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఆ మరునాడు జస్టిస్ అఫ్తాబ్ అలామ్ ఒక పిటిషన్ స్వీకరించి, అమిత్ షాను గుజరాత్‌నుంచి బహిష్కరించారు. దీంతో 2010-12 మధ్యకాలంలో అమిత్ షా బలవంతంగా గుజరాత్ బయట వుండాల్సి వచ్చింది. ఈ రెండేళ్ల కాలంలో ఆయన తన భార్యతో కలిసి ఢిల్లీలోని గుజరాత్ భవన్‌లోని ఒక గదిలో గడిపారు. ఎట్టకేలకు 2012 సెప్టెంబర్‌లో సు ప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన తిరిగి గుజరాత్ వచ్చారు. అదే ఏడాది నరాన్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. అప్పటికి డీలిమిటేషన్ కారణం గా సర్ఖెజ్ నియోజకవర్గాన్ని తొలగించారు. 2014లో సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో ఆయన పాత్ర వున్నట్టు ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ సీబీఐ కోర్టు తీర్పు చెప్పడంతో కేసునుంచి విము క్తమయ్యారు.

మోదీ ప్రధాని అయ్యాక జాతీయ రాజకీయాల్లో అమిత్ షా ఎంతో పేరుప్రఖ్యాతులు సంపాదిం చుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఆయన పోల్‌మేనేజ్‌మెంట్ "అపర చాణిక్యుడి"గా పేరుతెచ్చిపెట్టింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా 100మిలియన్ సభ్యత్వాల మార్క్‌ను బీజేపీ దా టింది. 2019 సాధారణ ఎన్నికల్లో బీజేపీ విజయానికి ఆయన వ్యూహచతురత ఎంతగానో పనిచేసింది. మొత్తం 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం నిర్వహించినవి 312! ఆయ మొత్తం 18 రోడ్‌షోలు, 161 బహిరంగసభలు, 1500 బీజేపీ సమావేశాలు నిర్వహించారు. ఆయన హెూం మంత్రిగా జమ్ము-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తున్న 370 అధికరణం తొలగింపు, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్, సిటిజన్ షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్-2019, క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) బిల్లు-2022, బిల్లులు ప్రవేశ పెట్టి పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందేలా చేయగలిగారు. ఒకరకంగా అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అపర చాణిక్యుడే అమిత్ షా!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



మంగళవారం 31-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 03 రూ॥ 6.00




## సన్నబియ్యం పథకం క్రెడిట్
# సీఎం రేవంత్ రెడ్డిదే

హైదరాబాద్, నేటిధాత్రి:
సన్నబియ్యం పంపిణీ పథకం విజయానికి పూర్తి క్రెడిట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఈ పథకానికి ఏడాది పూర్తయిన సందర్భంగా అసెంబ్లీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి సన్నబియ్యంతో ప్రత్యేక భోజనం చేశారు.
ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ, "సన్నబియ్యం ఆలోచన సీఎం రేవంత్ రెడ్డిదే. పేదల గౌరవంతో భోజనం చేయాలన్న ఆలోచనతో ఈ పథకం తీసుకొచ్చాం" అన్నారు. ఇప్పటి వరకు రూ. 14,560 కోట్లు ఈ పథకానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 86 శాతం మంది ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామని, ఫుడ్ సెక్యూరిటీ చట్టం ఆత్మను నిజంగా అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణేనని పేర్కొన్నారు. "ఎంత ఖర్చైనా ఈ పథకాన్ని కొనసాగిస్తాం. పేదల కడుపు నిండడం ప్రభుత్వానికి ప్రధాన బాధ్యత" అని ఉత్తమ్ స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ. 40 వేల కోట్లు జమ చేశామని, ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. అడిగిన ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు.

# కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు : సీఎం

పలు కీలక అంశాలపై మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ముఖ్యమంత్రి






హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల

12లో

# చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం

- ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు?
- సమాంతర ప్రభుత్వాలు నడిపిన మావోయిస్టులు

నక్సలిజం దేశాభివృద్ధికి ఆటంకం: అమిత్ షా



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఏ సమస్యకైనా చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని, తుపాకులు ఎప్పటికీ పరిష్కారం కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు? అని ప్రశ్నించిన ఆయన, నక్సలైట్లు అనుసరిస్తున్న సిద్ధాంతాలు భారతీయ నేల నుంచి పుట్టినవి కాదని, అవి విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న రక్తపాత భావజాలం అని తీవ్రంగా విమర్శించారు. సోమవారం పార్లమెంట్‌లో నక్సలిజంపై జరిగిన చర్చలో మాట్లాడిన అమిత్ షా, "మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు... కానీ హింసను ఎలా సమర్థిస్తారు?" అని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియా వంటి దేశాల్లో మావోయిస్టు భావజాలం పేరుతో జరిగిన రక్తపాతం ఎంత భయంకరమో ప్రపంచం చూసిందని, అలాంటి విధ్వంసక సిద్ధాంతాలకు భారత్‌లో స్థానం లేదని పేర్కొన్నారు.
అమిత్ షా మాట్లాడుతూ, "నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు. వారికి మావో ఆదర్శం. భగత్‌సింగ్, బిర్సా ముండా వంటి స్వాతంత్ర్య సమరయోధులతో నక్సలైట్లను పోల్చడం చరిత్రకే అవమానం" అన్నారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం, గిరిజన ప్రాంతాల పురోగతి వంటి అంశాలు నక్సలైట్ల ఎజెండాలో ఎప్పుడూ లేవని, వారి పోరాటం కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికే పరిమితమైందని విమర్శించారు.

### విద్య, వైద్యం, రోడ్లు... అన్నింటికీ శత్రువులే

### అభివృద్ధిని అడ్డుకోవడమే నక్సల్స్ ధోరణి

గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు, విద్యుత్, స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు, ఆరోగ్య సేవలు ఎంత అవసరమో అందరికీ తెలుసని, కానీ నక్సల్స్ మాత్రం ఇవన్నీ ధ్వంసం చేసే మార్గాన్నే ఎంచుకున్నారని అమిత్ షా మండిపడ్డారు. "స్కూళ్లు తగలబెడితే పిల్లలు ఎలా చదువుకుంటారు? ఆస్పత్రులు ధ్వంసం చేస్తే వైద్యం ఎలా అందుతుంది? బ్యాంకులు లేకపోతే ఆర్థిక వ్యవస్థ ఎలా బలోపేతం అవుతుంది?" అని ప్రశ్నించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత, వెనుకబాటుతనం, ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉండటానికి నక్సలిజమే ప్రధాన కారణమని ఆయన వ్యాఖ్యానించారు. "విద్య, వైద్యం, మౌలిక వసతులు చేరకుండా అడ్డుకోవడం ద్వారా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి దూరం చేశారు" అని ఆరోపించారు.

# ఉద్యమకారులు లేకపోతే సీఎంలు, మంత్రులుండేవారా

## ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత



- ఆ బాధ్యతను కాంగ్రెస్ నిర్వర్తిస్తే చరిత్ర అవుతుంది
- పట్టించుకోకపోతే చారిత్రక తప్పిదం అవుతుంది
- ఉద్యమకారులకిచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి
- మండలిలో ఎమ్మెల్సీ విజయశాంతి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి విజ్ఞప్తి చేశారు. సోమవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ విజయ శాంతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయినా.. ఇంకా ఉద్యమకారులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు సైతం అమలు కాలేదన్నారు. ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మాట ఇచ్చామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ విజయశాంతి గుర్తు చేశారు. ఆయా కుటుంబాలకు నెలకు రూ. 25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ సైతం ఇచ్చామని ప్రభుత్వానికి వివరించారు.
ఉద్యమకారులకు మనం తొలి ప్రాధాన్యం (ఫస్ట్ ప్రయారిటీ) ఇస్తామని భరోసా కూడా ఇచ్చామని ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఉద్యమకారులు తమను ప్రశ్నిస్తున్నారని శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ విజయశాంతి వివరించారు.
ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తి వేసి జూన్ 2వ తేదీ నాటికి వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇస్తామని హామీ ఇచ్చామని.. అది కూడా ఇంకా నెరవేరలేదని విజయశాంతి చెప్పారు. ఉద్యమకారులు లేకపోతే సీఎంలు, మంత్రులు ఉండేవారా? అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఆ బాధ్యతను కాంగ్రెస్ నెరవేరిస్తే మరో చరిత్ర అవుతుందని.. పట్టించుకోకుంటే చారిత్రక తప్పిదం అవుతుందని విజయ శాంతి పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవా లంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎమ్మెల్సీ విజయశాంతి సూచించారు.

## కాగ్ రిపోర్టుతో కాంగ్రెస్ సర్కార్ ఆర్థిక
# డొల్లతనం బట్టబయలు

### రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి నివేదిక



- బడ్జెట్‌లో మాటలు భారీగా.. ఆచరణలో ఘోర వైఫల్యం
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగిపారేసిన కాగ్
- రేవంతు పాలనా వైఫల్యాన్ని నిగ్గుతేల్చిన నివేదిక
- బీఆర్ఎస్ వాదనలకు బలం చేకూర్చిన కాగ్ రిపోర్టు
- అన్ రియలిస్టిక్ బడ్జెట్ అని తేటతెల్లం
- ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్న కాగ్
- అప్పులు తెచ్చారు గానీ, ఆస్తులు పెంచని కాంగ్రెస్
- దళిత, బలహీన వర్గాలపై సీఎం ప్రేమ వట్టిదేనని స్పష్టం చేసిన కాగ్
- కాగ్ రిపోర్టుతో అయినా కళ్లు తెరవండి
- ప్రతీకార రాజకీయాలు, రాష్ట్ర పరపతిని దెబ్బతీసే విధానాలకు స్వస్తి పలకండి
- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి ప్రతినిధి:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక క్రమశిక్షణ పూర్తిగా గాడి తప్పిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక స్పష్టం చేసిందని బీఆర్ఎస్ వర్గాలు తీవ్రస్థాయిలో విమర్శించాయి. బడ్జెట్‌లో చెప్పేది ఒకటి, ఆచరణలో చేసేది మరొకటి అనే అంశాన్ని కాగ్ నివేదిక కుండబద్దలు కొట్టిందని, ఇది రేవంత్ సర్కార్‌కు చెంపపెట్టు లాంటి నివేదికగా నిలిచిందని పేర్కొన్నాయి.
రాష్ట్ర సంక్షేమం, సాగునీటి రంగం, ఆదాయ వనరుల పెంపు, అప్పుల వినియోగం, బడ్జెట్ అమలు, రెవెన్యూ నియంత్రణ --- ఈ ప్రతి అంశంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని కాగ్ నివేదిక ద్వారా తేటతెల్లమైందని విమర్శించాయి. తాము ప్రభుత్వ పనితీరుపై ఇంతకాలం లేవనెత్తిన అంశాలనే కాగ్ కూడా తన నివేదికలో ప్రస్తావించిందని స్పష్టం చేశాయి.

### బడ్జెట్ అంచనాలు ఆకాశంలో... ఖర్చులు నేలమీద

2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలు, వాస్తవ ఖర్చుల మధ్య భారీ అంతరం ఉందని కాగ్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 2,21,242 కోట్ల బడ్జెట్ అంచనాలు చూపగా, వాస్తవంగా జరిగిన మొత్తం ఖర్చు రూ. 1,67,804 కోట్లు మాత్రమేనని తెలిపారు. అంటే ప్రభుత్వం తానే రూపొందించిన బడ్జెట్ లక్ష్యాల్లో కేవలం 76 శాతం మాత్రమే అమలు చేయగలిగిందని విమర్శించారు.

12లో



# క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనాలు

### జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్

హైదరాబాద్, నేటిధాత్రి:
మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే విధంగా భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ప్రిలిమినరీ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనాన్ని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సోమవారం లోక్‌భవన్‌లో జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, "క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఈ మొబైల్ వాహనం గ్రామీణ, పట్టణ పేదలకు పెద్ద వరం" అన్నారు. ఆస్పత్రిలో లభించే ప్రాథమిక స్క్రీనింగ్ సదుపాయాలన్నీ ఈ వాహనంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవలను మెదక్ ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ వాహనంలోని సౌకర్యాలను ఎంపీ రఘునందన్ రావు గవర్నర్‌కు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత చేరువ కావడానికి ఇటువంటి మొబైల్ హెల్త్ యూనిట్లు ఎంతో ఉపయోగకరమని అధికారులు అభిప్రాయపడ్డారు.

# గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు

### ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ



హైదరాబాద్, నేటిధాత్రి:
గిగ్ వర్కర్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. గిగ్ వర్కర్ల బిల్లును కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

12లో

# పౌర స్వేచ్ఛను హరించే బిల్లు



- ఇదొక క్రూరమైన ఆయుధం
- విమర్శకుల నోళ్లు మూయించే కుట్ర: హేట్ స్పీచ్ బిల్లుపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన లిలి'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు'లిలిపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును ఆయన లిలి"పౌర స్వేచ్ఛను హరించే క్రూరమైన ఆయుధం"లిలిగా అభివర్ణించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో, ప్రభుత్వం తనపై విమర్శలు చేసే వర్గాలను అణగదొక్కేందుకే ఇలాంటి నిరంకుశ చట్టాలను తీసుకొస్తోందని మండిపడ్డారు.
ఈ బిల్లు చట్టరూపం దాల్చితే భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రజాస్వామ్య మూల విలువలు, రాజ్యాంగ హక్కులు తీవ్ర ముప్పును ఎదుర్కొంటాయని కేటీఆర్ హెచ్చరించారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా, దుర్వినియోగానికి వీలుగా ఉన్నాయని విమర్శించారు.
"వ్యతిరేక భావాలు ప్రేరేపించడం, సామాజిక సమగ్రతను దెబ్బతీయడం వంటి పదజాలానికి స్పష్టమైన న్యాయ పరిమితులు లేవు. దీని అర్థం అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ప్రాధాన్యత ఇస్తుందన్న మాట. అలా జరిగితే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే వర్గాలపై ఈ చట్టం ఆయుధంలా మారుతుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.
అంతేకాకుండా, ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించినా వాటిని లిలి'ఫేక్

12లో

# న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు

న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలోని న్యాయవాదుల భద్రత కోసం 'అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు' తీసుకొస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు శాసనసభలో వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో చోటుచేసుకున్న న్యాయవాదులు వామనరావు దంపతుల హత్యను ఈ సందర్భంగా ప్రస్తావించిన ఆయన, "పట్టపగలే జరిగిన ఆ దారుణ ఘటన న్యాయవాదుల్లో భయాందోళనలు రేకెత్తించింది. అలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకొస్తున్నాం" అన్నారు. వామనరావు కుటుంబానికి అప్పట్లో పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని, భవిష్యత్తులో న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు, వేధింపులు జరగకుండా కఠిన రక్షణాత్మక చట్టం అవసరమైందని మంత్రి స్పష్టం చేశారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** మనేన్న కుమారుడైన గొల్ల కిష్టన్నకు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని జహీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. నరసింహ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.మాజీ వైస్ ఎంపీపీ వి. రాములు, టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కె. భీమయ్య, సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి, మల్చల్మ సహకార సంఘం వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, నాయకుడు సుభాష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమశేఖర్, గ్రామ సర్పంచ్ జగదంబ సోమశేఖర్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, సురేష్, పలువురు మాజీ ఎంపీడీఓలు పాల్గొన్నారు.అనంతరం, ఇందిరమ్మ ఇళ్ల 8 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ పత్రాలను అందజేశారు. అర్హులైన వారందరికీ మద్దతు ఇస్తామని, నిరాశ్రయులైన పేదలందరికీ ఇళు అందేలా చూస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. అంతేకాకుండా, ప్రతిఒక్కరూ వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి తమ ఇళ్లను కట్టుకోవాలని కోరారు.

# కార్మిక విదానాలకు విరుద్దంగ ఉన్న 4లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని నిరసన ర్యాలీ.

**▸▸జీవో ప్రతుల దగ్ధం చేసిన టియుసిఐ నాయకులు.**




**ఖమ్మం, నేటిధాత్రి:** కార్మిక విదానాలకు విరుద్దంగ ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని ఏప్రిల్ ఒకటిన జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులు బాగా ఖమ్మం ఏఐటీయూసీ కార్యాలయంలో జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు సి.వై పుల్లయ్య ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కే శ్రీనివాస్ పాల్గొన్నారు.నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని టి యు సి ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో టి యు సి ఐ ఆధ్వర్యంలో నిరసనర్యాలీ నిర్వహించి జీవో ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య జిల్లా సహాయ కార్యదర్శులు ఆవుల అశోక్ సి వై పుల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ బొమ్మ కంటి రవేష్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.




# అక్షర స్కూల్ లో జరిగిన సంఘటనపై జిల్లా మంత్రి ఎమ్మెల్యే స్పందించ లేదు

**▸▸రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతీయాజ్ ఇసాక్**



**వనపర్తి, నేటిధాత్రి:** అక్షర స్కూల్ జరిగిన పై అధికార పార్టీ మాజీ కౌన్సిలర్ బేర సారాలు కుదరక పోవడంతో టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలేదని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా స్కూల్ లో జేరిగిన సంఘటన గురించి ఎమ్మెల్యే రెస్పాన్స్ కాలేదని స్కూల్ యజమాన్యాన్ని కాపాడడానికి ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేతలపై స్కూల్ యాజమాన్యంతో ఫిర్యాదు చేయించారని చెప్పారు ఇంత సంఘటన జరిగితే కూడా పోలీస్ అధికారులు కనీసం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి జరిగిన సంఘటన గురించి విలేకరులకు తెలుపలేదని ఆవేదన వ్యక్తం చేశారు మైనారిటీ ప్రజల ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ముస్లిం మైనారిటీలు హిందువుల పండుగలు కలిసి ఐకమత్యంగా జరుపుకుంటారని అన్నారు నాలుగు రోజుల తర్వాత అక్షర స్కూల్లో జరిగిన సంఘటన బయటకు వచ్చిందని అన్నారు వనపర్తి లో రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నేతలు సంఘాలు ఐక్యతతో అక్షర స్కూల్ అనుమతులు రద్దు చేయించాలని పిలుపునిచ్చారు అక్షర స్కూల్ సంఘటనపై జిల్లా మంత్రి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందించలేదని కనీసం జరిగిన సంఘటనపై కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేయలేదని అన్నారు అక్షర స్కూల్ రిజిస్ట్రేషన్ పర్మిషన్ రద్దు చేయుటకు విద్యాశాఖ ఉన్నతాధికారులకు హైదరాబాదులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి టిఆర్ఎస్ నేతల మైనారిటీల సహకారంతో ఫిర్యాదు చేస్తామని చెప్పారు ఇటువంటి స్కూల్లో తమ పిల్లలను అడ్మిషన్లు చేయవద్దని వనపర్తి ప్రజలను కోరారు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో మైనారిటీలకు 102 గల్స్ కళాశాలలో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు అక్షర స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయుటకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి విద్యాశాఖ అధికారులకు లెటర్ రాయాలని ఆయన డిమాండ్ చేశారు వనపర్తి నియోజకవర్గం లో ప్రజల ఓట్లతో ఎమ్మెల్యే గెలిచారని పదవులు శాశ్వతం కాద విలువలు ముఖ్యమని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో జిల్లా టిఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మైనారిటీ నేతలు అమర్ రహిమాన్ జోహెబ్ హుస్సేన్ సయ్యద్ జెమీల్ ఇమ్రాన్ వాజీద్ ఇంతీయా జ్ పేపర్ బాయ్ షేక్ బిక్కన్ బీ ఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లి పాఠశాలలో బ్యాగులు,పండ్లు పంపిణి



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ లండన్ లో ఉంటున్న గోళ్ళ అస్మిత శ్రీమన్ దంపతుల కుమారుడు శక్తి స్వరూప్ జన్మదిన సందర్భంగా, వరంగల్ లో ఉంటున్న బరుపటి అశ్విత్ చంద్ర, యోగిత వర్మల జన్మదినం సందర్భంగా బ్యాగులు,అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవ,కంచరాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ పాల్గొన్నారు.

# మట్టి కుండలతో మంచి ఆరోగ్యం



**పరకాల, నేటిధాత్రి:** ఎండాకాలం వచ్చేసరికి శరీరానికి చల్లదనం అత్యంత అవసరం అవుతుంది. అధిక ఉష్ణోగ్రతలు, దాహం, అలసట,డీహైడ్రేషన్ వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తాయి. ఇలాంటి సమయంలో మన పూర్వీకులు ఉపయోగించిన సాంప్రదాయ పద్ధతులు మళ్లీ ప్రాముఖ్యత పొందుతున్నాయి. వాటిలో ముఖ్యమైనది మట్టి కుండలు వినియోగం. ప్లాస్టిక్, ఫ్రిజ్ వాటర్‌లకు బదులుగా మట్టి కుండలో నిల్వ చేసిన నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మట్టి కుండలోని నీరు సహజంగా చల్లబడుతుంది. ఎలాంటి విద్యుత్ అవసరం లేకుండా నీటిని చల్లగా ఉంచే సామర్థ్యం మట్టికి ఉంది. ఇది పూర్తిగా సహజ ప్రక్రియ కావడంతో శరీరానికి హానికరం కాదు. మట్టి కుండలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత సరిగా నియంత్రితమవుతుంది. అధిక వేడి వల్ల కలిగే హీట్ స్ట్రోక్,దాహం,అలసట వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే, మట్టి కుండ నీటిలో సహజ ఖనిజాలు ఉండడం వల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. కడుపు సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు. ఫ్రిజ్‌లో నిల్వ చేసిన చల్లని నీరు తాగితే కొంతమందికి గొంతు నొప్పి,జలుబు,దగ్గు వంటి సమస్యలు రావచ్చు. కానీ మట్టి కుండ నీరు సహజ చల్లదనంతో ఉండటంతో అలాంటి ఇబ్బందులు ఉండవు. చిన్నపిల్లలు, వృద్ధులు



కూడా భయపడకుండా తాగవచ్చు. ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే మట్టి కుండలు పర్యావరణానికి మిత్రులు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా ఇప్పుడు మట్టి కుండల వినియోగం మళ్లీ పెరుగుతోంది. ఎండాకాలంలో ప్రజలు మట్టి కుండలను ఇంట్లో తప్పనిసరిగా ఉపయోగించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందే ఈ పద్ధతిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. సారాంశంగా,మట్టి కుండలు మన ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా ప్రకృతిని కూడా రక్షిస్తాయి. ఎండాకాలంలో చల్లని నీటికి సహజ మార్గం కావాలంటే మట్టి కుండలే ఉత్తమ పరిష్కారం అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# బాలుడి కుటుంబానికి అండగా బోనగిరి ఎంపీ



**▸▸వీధి కుక్కల దాడిలో కంటిచూపు కోల్పోయిన బాలుడికి అండగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి, నేటిధాత్రి:** భువనగిరి పట్టణంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి, దురదృష్టవశాత్తూ కంటిచూపును కోల్పోయిన చిన్నారి ప్రియాంష్ పరిస్థితిపై భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు బాలుని వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బాలుడిని ఎంపీ గారు స్వయంగా పరామర్శించారు. కంటికి సంబంధించిన ప్రాథమిక చికిత్స పూర్తయిన నేపథ్యంలో, ఎంపీ గారు ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాలుడి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన తక్షణమే స్పందిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారితో మరియు బీబీనగర్ ఎయిమ్స్ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా చర్చించారు. చిన్నారి ప్రియాంష్‌కు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా, బీబీనగర్ ఎయిమ్స్ ద్వారా సాధ్యమైనంత మెరుగైన మరియు అత్యాధునిక వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ గారిని మరియు ఎయిమ్స్ అధికారులను ఎంపీ గారు కోరారు. ఆడుకోవాల్సిన వయసులో ఇలాంటి ప్రమాదం జరగడం అత్యంత బాధాకరమని, బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు.

# అరుణోదయ సాంస్కృతిక సమైక్య వరంగల్ జిల్లా ఉమ్మడి కమిటీ ఎన్నిక

**▸▸అధ్యక్షుడిగా ఇట్టబోయిన రవి, కార్యదర్శిగా గుర్రం అజయ్**





**నర్సంపేట, నేటిధాత్రి:** అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఉమ్మడి వరంగల్ జిల్లా 7వ మహాసభ సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఇట్టబోయిన రవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుర్రం అజయ్ ఎన్నికయ్యారు. సభకు ముందు ఇట్టబోయిన రవి అరుణోదయ జెండాను ఆవిష్కరించారు. సభలో ముఖ్య వక్తలుగా యోచన, ప్రజాకవి వాగ్గేయకారుడు, అరుణోదయ సహాయ కార్యదర్శి చిరంజీవి, ఇడంపాక శ్రీశైలం మాట్లాడారు. హైదరాబాద్‌లో ఏప్రిల్ 10, 11 తేదీల్లో నిర్వహించనున్న అరుణోదయ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుర్రం అజయ్ మాట్లాడుతూ, దోపిడీ, పీడన, అణచివేతలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాల తరపున పోరాడుతున్న సాంస్కృతిక సంస్థగా అరుణోదయ పనిచేస్తోందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో 1974లో అరుణోదయ ఆవిర్భవించిందని తెలిపారు. ఒగ్గుకథ, బుర్రకథ, హరికథ, నృత్యం వంటి జానపద కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిందన్నారు. సారా, కరువు, డ్రగ్స్, గంజాయి, వరకట్నం, మూఢనమ్మకాలపై పాటల ద్వారా ఉద్యమాలు నిర్వహించిందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా కళారూపాలతో ప్రజలను ఉద్యమం వైపు నడిపించిందన్నారు. గిరిజన, దళిత, ముస్లిం మైనారిటీ, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జరిగిన ఉద్యమాల్లో అరుణోదయ కీలక పాత్ర పోషించిందన్నారు. అమరులైన కళాకారులను స్మరించుకుంటూ గతాన్ని సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు హైదరాబాద్‌లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా కమిటీ సభ్యులుగా జన్ను కార్తీక్, మల్లయ్య చారి, సౌందర్య, గద్దల వసంత, గద్దల శ్యాంసుందర్, నంబియార్ తదితరులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, నాయకులు బండి కోటేశ్వర్లు, గట్టి కృష్ణ, గంగుల దయాకర్, జక్కుల తిరుపతి, పూలక్క, మల్లన్న, పాణి, ఆకుల వెంకటస్వామి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడు కాంగ్రెస్ పార్టీ నేత రాగివేణుకు నివాళులర్పించిన వాకిటి శ్రీదర్

**వనపర్తి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగివేణు అనారోగ్యంతో మృతి చెందారు ఈవిషయం తెలుసుకున్న మృతు రాగివేణు బాల్య మిత్రుడు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాగివేణు కుటుంబ సభ్యులను ఓదార్చరు సీనియర్ జెర్నలిస్టులు ఓంకార్ కాగితాల గోపాల్ పొలిశెట్టి సురేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు బి కృష తైలం శంకర్ ప్రసాద్ శ్రీను తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగివేణు మృతి పై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు



# వనపర్తి లో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వనపర్తి, నేటిధాత్రి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి తెలుగుదేశం పార్టీ అద్యరములో వనపర్తి లో హనుమాన్ టేకిడి లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిచారు తెలుగుదేశం పార్టీ జెండాను రామన్ గౌడ్ ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ రాములు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని గొప్ప నాయకుడు, ఎన్ టి ఆర్ అని అయన ముఖ్యమంత్రి గా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు కమాన్ చౌరస్తాలోని పార్టీ జెండాను శ్రీనివాస్ రెడ్డి ఎగురవేశారు అనంతరం వనపర్తి పట్టణ ప్రధాన రహదారుల గూండా బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎండి దస్తగిరి రాష్ట్ర నాయకులు న్యాయ వాదీ షాకీర్ హుస్సేన్ వనపర్తి మండల నాయకులు చిట్యాల బాలరాజ్ ,అప్పా యపల్లి బాలయ్య ,ఉపేందర్ ,దాసు. పెద్దమందడి మండల నాయకులు రాధాకృష్ణ గణపురం మండల నాయకులు- యాదయ్య, శ్రీను . పెబ్బేరు మండల నాయకులు-సితార ,వాకిటి బాలరాజు, రాఘవేందర్ గౌడ్ అలాగే వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య మేదరి బాలయ్య, ఆవుల శీను, ఫారుక్ బి శేఖర్ ,శివాచారి కృష్ణయ్య ,ముక్తార్, రాజు మేస్త్రి, కొత్తగొళ్ల శంకర్ కె గిరి డి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# బెట్టింగ్ యాప్‌ల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలి.

**ఎస్సై పోచంపల్లి సతీష్.**



**చిట్యాల, నేటిధాత్రి:** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభం నేపథ్యంలో, చిట్యాల మండలంలోని యువత ఎవరూ కూడా నేరుగా లేదా ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లకు పాల్పడవద్దని చిట్యాల ఎస్ఐ సతీష్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈజీ మనీ కోసం ఆశపడి యువత తమ విలువైన జీవితాలను మరియు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న రకరకాల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు యువతను ఆకర్షించి, వారిని అప్పుల పాలు చేస్తున్నాయి. ఇటువంటి యాప్‌ల ద్వారా లావాదేవీలు జరిపే వారిపై సైబర్ క్రైమ్ మరియు లోకల్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. 2. మండలంలోని గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో బెట్టింగ్ నిర్వహించే ముఠాల పైన, పందాలు కాసే వ్యక్తుల పైన నిఘా పెంచాము. ఎవరైనా పట్టుబడితే వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తాము. 3. బెట్టింగ్‌కు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు లేదా పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌కు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని గుర్తుంచుకోవాలి. తల్లిదండ్రులు యువత తమ సెల్ ఫోన్లలో ఏయే యాప్‌లు వాడుతున్నారు, ఎవరితో ఫోన్లు మాట్లాడుతున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలి. "బెట్టింగ్ అనే వ్యసనంలో పడి మీ బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు" అని ఎస్ఐ గారు హితవు పలికారు. ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ.



**బాలానగర్, నేటిధాత్రి:** జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని మన్నెగూడెం తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని జోగ్య నాయక్ తాండలో అంగన్వాడీ ఉపాధి ఎన్.ఆర్.జి.సి పథకం ద్వారా నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ జటావత్ రాజు నాయక్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య సదుపాయాల మెరుగుదలకు ఈ నిర్మాణ పనులు ఉపయోగపడనున్నాయని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తొలగుతాయన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేనావత్ హీర్యా నాయక్, ఎన్.ఆర్.జి.సి నాగేశ్వరి, 6వ వార్డు సభ్యులు అంజి వెంకటేష్, 7వ వార్డు సభ్యులు నేనావత్ హరిసింగ్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ డిప్యూటీ సర్పంచ్ సోమ్లా నాయక్, నేనావత్ రాములు నాయక్, కాంట్రాక్టర్ రాజు, నర్సింహ, రవి, జగ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్, ఆన్‌మ్యాన్ కార్మికుల ధర్నా



▸▸ విద్యుత్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్టిజన్, ఆన్‌మ్యాన్ కార్మికుల ధర్నా కార్యక్రమం ఉధృతంగా కొనసాగింది ఈ కార్యక్రమం టీవీఏఈ జేఏసీ చైర్మన్ నాగుల తిరుపతిరెడ్డి, కన్వీనర్ తిప్పరపు రాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రెండు డివిజన్ల నుండి సుమారు 80 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ కన్వీనర్ యల్లా సురేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా యల్లా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ సంస్థలో ఒకే విధమైన సర్వీస్ రూల్స్ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ఒక విధంగా, ఓ ఎండమ్ ఉద్యోగులకు ఏపీఎస్పీ సర్వీసెస్ ఇస్తున్నారు ఆన్‌మ్యాన్ కార్మికులకు ఆర్టిజన్ గా గుర్తించాలని ఒకే సంస్థలో ఒకే విధంగా సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ విద్యుత్ సంస్థల్లో రెండు సర్వీస్ రూల్స్ విధానం కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్హతల ఆధారంగా అందరు ఆర్టిజన్ కార్మికులను ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ ప్రకారం కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ఉన్న రెండు విద్యుత్ డిస్కమ్‌లలో ఎస్పీడీసీఎల్‌లో ఆన్‌మ్యాన్ కార్మికులను ఇప్పటికే ఆర్టిజన్‌గా గుర్తించగా, ఎన్పీడీసీఎల్‌లో గుర్తించకపోవడం అన్యాయమని తెలిపారు. ఎస్పీడీసీఎల్ తరహాలోనే ఎన్పీడీసీఎల్‌లో కూడా ఆన్‌మ్యాన్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలని ప్రభుత్వం, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఎప్పుడైనా సమ్మెకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.జిల్లా చైర్మన్ నాగుల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయడం వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు. విద్యార్హతల ఆధారంగా ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ తక్షణమే కన్వర్షన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లా కన్వీనర్ తిప్పరపు రాజు మాట్లాడుతూ, ఎన్పీడీసీఎల్ పరిధిలో సుమారు 1600 మంది ఆన్‌మ్యాన్ కార్మికులు అన్యాయ పరిస్థితుల్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అమలు చేస్తున్న విధానాన్ని అనుసరించి, ఎన్పీడీసీఎల్‌లో కూడా ఆన్‌మ్యాన్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలని కోరారు. అదేవిధంగా మీటర్ రీడర్స్, పీస్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే, రెండో తేదీన సర్కిల్ ఆఫీస్ వద్ద ధర్నాతో పాటు వంట-వార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఏడో తేదీన ఎన్పీడీసీఎల్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించి, ఎనిమిదో తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు కఠిన హెచ్చరిక జారీ చేశారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఏ క్షణమైనా సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు స్పష్టం చేశారు. ఈ ధర్నాలో ఆర్టిజన్, ఆన్‌మ్యాన్ కార్మికులు భారీగా పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఉపసర్పంచ్ నాగరాజు.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలనికి ఇటీవల నూతనంగా వచ్చిన ఎస్సై పోచంపల్లి సతీష్ ను సోమవారం రోజున గుంటూరు పల్లి ఉపసర్పంచ్ ముద్దన నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఇతని వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ గౌరవ అధ్యక్షుడు నర్రా శివ రామకృష్ణ వున్నారు.

# మాదన్నపేట పాఠశాలకు రూ. లక్ష విలువగల ఫర్నిచర్ అందజేత.

▸▸ ప్రభాకర్ రావు ను అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం...



**హనుమకొండ, నేటిధాత్రి:** కమలాపూర్ (హనుమకొండ మండలంలోని మాదన్నపేట ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన గంగు ప్రభాకర్ రావు రూ.ఒక లక్ష విలువగల ఫర్నిచర్ ను అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లూరు వెంకన్న తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సౌలభ్యం కోసం బెంచీలు టేబులు,ఇనుప అల్మరాల తో పాటు కుర్చీలను అందజేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవసరాల మేరకు ఫర్నిచర్ అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ప్రభాకర్ రావును ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం గ్రామానికి చెందిన దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొల్లూరు వెంకన్న తోపాటు ఉపాధ్యయబృందం శ్రీనివాస్,శ్రీరాములు,ప్రమీల, కుమారస్వామి,రమాదేవి, అరుణ,జ్యోతి,సృజన తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ ఎన్‌పీఆర్‌డీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్‌ను సైదా నాయక్ డీఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు.హౌఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని అభిప్రాయపడ్డారు.హౌదివ్యాంగులపై చట్టవిరుద్ధంగా దాడి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.హౌవారి ఆస్తిపై దాడి జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.హౌప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.హౌఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ప్రధాన కార్యదర్శి కొనింటి నరసింలు, సీనియర్ నాయకుడు ఐమద్ అన్నా, మొగుడంపల్లి మండలం ఎన్‌పిఆర్‌డి అధ్యక్షుడు రాజ్‌కుమార్, జహీరాబాద్ ఎన్‌పిఆర్‌డి అధ్యక్షుడు ముహమ్మద్ వాజిద్, ఉపాధ్యక్షుడు మాచెందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు క్యాంప్ బస్తికి చెందిన గజెలి మోహన్ కు తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ ఉగాది పురస్కారం.



**బెల్లంపల్లి, నేటిధాత్రి:** బెల్లంపల్లి నియోజకవర్గం గజెలి మోహన్ కు తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ ఉగాది పురస్కారం తారా ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ తెలంగాణ ఆధ్వర్యంలో గతా 25 సంవత్సరాలుగా అంతర్జాతీయంగా జాతీయంగా అనేక సాంప్రదాయ సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ కళా రంగంలో అసమాన సేవలు అందిస్తున్నది. దీనిలో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని ప్రోత్సహించి వారికి అవార్డులు అందించడం జరుగుతున్నది, దానిలో భాగంగానే ఈనెల 28 29 తేదీలలో గోదావరిఖని లోని ఆర్కే గార్డెన్ మార్కండేయ కాలనీలో జాతీయస్థాయి ఉగాది పురస్కారాలు, నల్ల వజ్రం అవార్డులను బహుకరిస్తున్నది. పాద ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు అక్కినేని నాగార్జున జాతీయ అవార్డు గ్రహీత సంకె రాజేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుచున్నది దీనిలో భాగంగా సామాజిక సేవా రంగాలలో విద్యా రంగంలో సాంస్కృతిక రంగాలలో గత 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న బెల్లంపల్లి పట్టణ వాసి సామాజిక సేవా కార్యకర్త, లెక్చరర్ అయినా గజెల్లి మోహన్ కి జాతీయ స్థాయి ఉగాది పురస్కారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాదా అకాడమీ అధ్యక్షులు సంకె రాజేష్ రామగుండం ఏసిపి ప్రతాప్ ప్రముఖస్ మ్యూజిక్ డైరెక్టర్ గంటాడి కృష్ణ అంతడుపుల నాగరాజు వారి చేతుల మీదుగా అవార్డులు స్వీకరించడం జరిగింది. మోహన్ 30 సంవత్సరాలుగా సంఘమిత్ర యూత్ క్లబ్ ద్వారా జన విజ్ఞాన వేదిక ద్వారా లోక్ సత్తా ద్వారా ఎన్నికల నిఘా వేదిక, ద్వారా జ్ఞానమిత్ర గ్రంథాలయం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు అక్షరాస్యత కార్యక్రమం , మూఢ నమ్మకాలపై అవగాహన, ప్రజాస్వామ్యం పరిరక్షణపై పర్యావరణ పరిరక్షణపై, గ్రంథాలయ నిర్వహణ , నాని యువజన క్రీడా కార్యక్రమాలు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారిగా విద్యార్థిని విద్యార్థులచే గ్రామీణ ప్రత్యేక శిబిరాల నిర్వహణ మేడారం జాతర, బుగ్గ జాతర, గోదావరి పుష్కరాలు ,ఎన్నికలలో వాలంటీర్లుగా సేవలందించడం జరిగింది దీనికి గాను గతంలో ఉత్తమ యువజన అవార్డు గ్రహీత, ఉత్తమ సోషల్ వర్కర్, రాష్ట్ర గవర్నర్ ద్వారా యాప్త అవార్డు, ఉత్తమ రక్తదాత అవార్డు, స్టేట్ బెస్ట్ సిటిజెన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ అవార్డు, జిల్లా కలెక్టర్లచే అనేకసార్లు ఉత్తమ ప్రశంసా పత్రాలు ,, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అవార్డు, ఇవి గాక మరెన్నో రాష్ట్ర జిల్లా స్థాయిలో అనేక ప్రశంసా పత్రాలు, ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగింది.విద్యార్థులచే గ్రామీణ ప్రత్యేక శిబిరాల నిర్వహణ మేడారం జాతర, బుగ్గ జాతర, గోదావరి పుష్కరాలు ,ఎన్నికలలో వాలంటీర్లుగా సేవలందించడం జరిగింది దీనికి గాను గతంలో ఉత్తమ యువజన అవార్డు గ్రహీత, ఉత్తమ సోషల్ వర్కర్, రాష్ట్ర గవర్నర్ ద్వారా యాప్త అవార్డు, ఉత్తమ రక్తదాత అవార్డు, స్టేట్ బెస్ట్ సిటిజెన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ అవార్డు, జిల్లా కలెక్టర్లచే అనేకసార్లు ఉత్తమ ప్రశంసా పత్రాలు ,, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అవార్డు, ఇవి గాక మరెన్నో రాష్ట్ర జిల్లా స్థాయిలో అనేక ప్రశంసా పత్రాలు, ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగింది.

# ఆమనగల్ మున్సిపల్ అభివృద్ధి లక్ష్యం.





**ఆమనగల్, నేటిధాత్రి:** కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్ పట్టణంలో సోమవారం నాడు సురసముద్రం చెరువు అభివృద్ధి పనులు టి, యు, ఎఫ్, ఐ, డి, సి నిధులనుండి, రెండు కోట్ల 50 లక్షలతో సుందరీకరణ పనులను. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో చేపడుతున్న పనులను ఇరిగేషన్ డి ,

ఈ, AE ,మున్సిపల్ డి, ఈ AE ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్, కమిషనర్ శంకర్ నాయక్ కలిసి, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కట్ట మైసమ్మ ఆలయ చైర్మన్ ముక్తాల వెంకటయ్య, ఎనిమిదో వార్డ్ ఎనుమల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ పూసల సత్యం, గుండ్రాతి కుమార్ గౌడ్ ,గుద్దేటి శివ,కండే సాయి, ఎంగలి ప్రసాద్, బైకని యాదయ్య, సభావాట్ శ్రీను నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు...

# 14 స. బాలికలు హెచ్ పివి టీకాలు వేయించుకోవాలి

▸▸ మున్సిపల్ చైర్మన్ కొమురయ్య వైస్ చైర్మన్ శ్రీనివాస్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలో 26వ వార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (గర్భాశయ ముఖంలో ఏర్పడే క్యాన్సర్) 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాలు చేరని బాల, బాలికలకు హెచ్ పివి టీకలు వేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ శ్రీ అంబాల శ్రీనివాస్ 26వ వార్డు కౌన్సిలర్ దుర్గం రాధా ఐలయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఈ గర్భాశయ ముఖం లో ఏర్పడే క్యాన్సర్ అనేది సహజంగా 45 సంవత్సరాలు 50 సంవత్సరాల లోపు మహిళలను ఏర్పడుతుంది కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా ఈ వ్యాధి ఇప్పుడు అన్ని వయసుల వారికి వస్తుంది కాబట్టి ఈ వ్యాధి రాకుండా హెచ్ పివి టీకలు వేసుకోవాలి చిన్న వయసులో వివాహం వ్యక్తిగత శుభ్రత లోపం వల్ల ఈ వ్యాధి ప్రభావం ఉంటుంది కాబట్టి అందరూ కూడా 14 సంవత్సరాల నిండిన బాల బాలికలు ఈ టీకాలు కంపల్సరిగా వేసుకోవాలని సూచించడం అదేవిధంగా నూతనంగా ఎన్నికైన భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ 26వ వార్డు కౌన్సిలర్ రాధ 25 వ వార్డు కౌన్సిలర్ పోనగంటి మేఘన శ్రీనివాస్ 24 వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్ ను ఆసుపత్రి డాక్టర్లు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్స్ నర్సులు ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడం

▸▸ HPV (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ జిల్లా భూపాలపల్లి డి ఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ మండల వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ నవత ఆధ్వర్యంలో సోమవారం రోజునగ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ గారి చేతుల మీదుగా, ముఖ్య అతిథి తాసిల్దార్ సునీత సమక్షంలో ఘనంగా ప్రారంభించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళలు మరియు బాలికలను సర్వైకల్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడం. HPV వైరస్ కారణంగా వచ్చే వ్యాధులను ముందుగానే నివారించేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో ప్రయోజనకరమని డా. నవతా గారు తెలిపారు. ఈ HPV వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ముఖ్యంగా 14-15 సంవత్సరాల బాలికలకు టీకా ఇవ్వబడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి టీ.బి. ముక్త్ భారత్ అభియాన్ కింద టీబీ బాధితులకు పోషకాహార కిట్లు అందజేయడం జరిగింది. ఈ కిట్లు రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనా రాజేందర్ ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, స్టాఫ్ నర్స్ సరిత, కల్పన, ల్యాబ్ టెక్నీషియన్ సంపూర్ణ, ANMs మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమీప ఆరోగ్య కేంద్రాలలో HPV వ్యాక్సిన్ తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో నిరంతరంగా కొనసాగుతుందని డాక్టర్ నవత తెలిపారు



# ప్రభుత్వ పాఠశాల డయాస్ ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

▸▸ మాజీ ఉపసర్పంచ్ రామగుండం రాజకుమార్






**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో సర్పంచ్ వ్యవహారంపై తీవ్ర వివాదం చెలరేగింది. గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రాజకుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, జిల్లా కలెక్టర్ కి అధికారికంగా ఫిర్యాదు చేశారు. వారి ఆరోపణల ప్రకారం గ్రామంలో సుమారు రూ. 10 లక్షల విలువ కలిగిన ప్రభుత్వ పాఠశాలలో డయాస్ (వేదిక) ను ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేయడం జరిగింది. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ఈ ఆస్తులను ధ్వంసం చేయడం పూర్తిగా ప్రజా నిధుల దుర్వినియోగానికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూల్చివేతలో సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అనుమతి తీసుకోకుండా గ్రామ సభ తీర్మానం లేకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, గ్రామ ప్రజల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని వారు తీవ్రంగా విమర్శించారు.

ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ రాజకుమార్ మాట్లాడుతూ, "ప్రజల డబ్బుతో నిర్మించిన ఆస్తులను అన్యాయంగా కూల్చివేయడం గ్రామ అభివృద్ధికి పెద్ద దెబ్బ బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు. కలెక్టర్ సమర్పించిన ఫిర్యాదులో బీఆర్ఎస్ నాయకులు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ధ్వంసమైన ప్రభుత్వ ఆస్తులను పునరుద్ధరించాలని గ్రామ పాలనలో పారదర్శకతను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై గ్రామ ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్య ప్రక్రియలను పక్కనబెట్టి తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈదునూరి భూమయ్య, నల్లగాశ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ఆవాల అరుంధతి-గిరిబాబు,మేదుదుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్, భూకబ్జాలపై గవర్నర్‌కు ఫిర్యాదు

**జహీరాబాద్, నేటిధాత్రి:**

కాంగ్రెస్ మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్, భూకబ్జాలకు పాల్పడటంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు రాజ్‌భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసి ఫిర్యాదు చేశారు. హౌబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నేరు హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.



# క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు

▶▶ఎస్సై ఎం కాశినాథ్ యాదవ్



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మార్చ్ 30: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ ప్రారంభం కావడంతో, క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ రూరల్ ఎస్సై ఎం కాశీనాథ్ యాదవ్ మీడియా ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువత బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. క్రికెట్ బెట్టింగ్ కారణంగా కుటుంబాలు రోడ్డున పడతాయని, అప్పుల పాలై, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందని ఎస్సై అన్నారు. బెట్టింగ్ రాయుళ్లపై, ముఖ్యంగా ఆన్‌లైన్ యాప్‌లు (టెలిగ్రామ్ , వాట్సాప్ , ఇన్‌స్టాగ్రామ్ ) ద్వారా నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని అక్రమాలకు పాల్పడితే పిడి యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకుంటామని బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు.యువత, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు కూడా నిఘా ఉంచాలని,మీ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కాశీనాథ్ యాదవ్ తెలిపారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ...

▶▶ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ – ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబాలకు ఆర్థిక సహాయం.



**కల్వకుర్తి, నేటిధాత్రి:**

కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన ఆర్యవైశ్య అల్లంపల్లి శ్రీను అనారోగ్యంతో మరణించడం జరిగింది.

ఈ విషయాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి పిల్లల చదువుకు సహాయం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం కల్వకుర్తి మండలం అధ్యక్షులు గంధం ప్రసాద్, ఆర్య వైశ్య సంఘం నాయకుడు దాచపల్లి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేష్ సైన్యం దారమోని గణేష్ , ఐలా శేఖర్ గౌడ్, ఆర్య వైశ్య సంఘం నాయకులు పోల నరేష్, ఆకారపుశివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ ప్రారంభం

▶▶రూ.50 వేల పుస్తకాలు అందజేసిన డాక్టర్ మాలోతు రవీందర్




**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో విద్యార్థుల భవిష్యత్ పోటీ పరీక్షల సన్నద్ధతకు తోడ్పడే ఉద్దేశంతో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుశ్రుత ఫౌండేషన్ అధ్యక్షులు, మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ కళాశాలకు రూ.50 వేల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బైరి సత్యనారాయణ అధ్యక్షతన, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సోమయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, రైల్వే, గ్రూప్స్, సివిల్స్, ఎస్ఎస్సీ, పోలీస్ తదితర పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే సమయపాలన, క్రమశిక్షణ, సరైన పాఠ్య ప్రణాళిక, నిరంతర సాధన అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సరైన మార్గదర్శకత్వం, వనరులు లభిస్తే ఉన్నత స్థానాలను సాధించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే విజయాన్ని సాధించగలరని, ముఖ్యంగా ఆడపిల్లలు చదువుల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో రాణించేందుకు నాణ్యమైన పుస్తకాలు, సరైన మార్గదర్శకత్వం అవసరమని, ఈ సెల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సోమయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించడం, ప్రారంభ దశ నుంచే సిద్ధం చేయడం, సరైన మార్గనిర్దేశం చేయడం ఈ సెల్ ప్రధాన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యనారాయణ కందాల, స్టాఫ్ సెక్రటరీ ఎం.ఎం.కె. రహీముద్దీన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్. కమలాకర్, డాక్టర్ బద్రు భూక్యా, డాక్టర్ రాంబాబు, డాక్టర్. రాజీరు రుద్రాణి, గ్రంథాలయ పాలకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ రావుల సన్నిహితుడు రాగివేణు మృతి పట్ల దిగ్భ్రాంతి.

**వనపర్తి, నేటిధాత్రి:**



మాజీ ఎంపీ వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల.చంద్రశేఖర్ రెడ్డి రాగివేణు మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈసందర్భంగా రావుల మాట్లాడుతూ వనపర్తి రాయిగడ్డ 1వ వార్డు రాగివేణు తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు నాకు ఆత్మీయుడు గా అన్నిటికీ నాతో పాటు సుదీర్ఘకాలం పనిచేసి మమ్మల్ని వీడి పోవడం నన్ను కలచి వేసిందని అన్నారు వేణు కుమారుడు చంద్రశేఖర్ తో రావు ల ఫోన్ లో మాట్లాడి కుటుంబసభ్యులను ఓదార్చి దైర్యంగా ఉండాలని తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారువేణు ఆత్మకు భగవంతుడు శాంతి కలిగించాలని ఆకాంక్షించారు

# రాజీవ్ ఆరోగ్యశ్రీ హనుమకొండ జిల్లా నూతన అధ్యక్షునిగా గురిజాల తిరుపతి

**నడికూడ, నేటిధాత్రి:** రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య మిత్ర హనుమకొండ జిల్లా నూతన అధ్యక్షులుగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన గురిజాల తిరుపతి, ఉపాధ్యక్షురాలుగా తాళ్లపెల్లి పావని నీ రాష్ట్ర అధ్యక్షులు గిరియాదయ్య,

రాష్ట్ర కార్యదర్శి కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు రవీందర్ ల ఆధ్వర్యంలో అలాగే హనుమకొండ ఆరోగ్యామిత్రల సమక్షంలో ఎన్నుకున్నారు.



ఈ కార్యక్రమలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరోగ్యామిత్రాలు,వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండా శ్రీకాంత్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దొంతోజు కుమారస్వామి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన వారిని ఉమ్మడి జిల్లా కోర్డినేటర్,జిల్లా మేనేజర్, టీమ్ లీదర్లు ఆఫీస్ అసోసియేట్ అభినదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తిరుపతి మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అలాగే జిల్లా కమిటీ సభ్యులకు అలాగే తోటి ఆరోగ్య మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నల్ల వజ్రం పురస్కారం అందుకున్న భాస్కర్ల రాజేశం

**శ్రీరాంపూర్, నేటిధాత్రి:**



వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని సామాజిక సేవా తత్పరులుగా గుర్తించి నల్ల వజ్రం పురస్కారం అందించారు. ఆదివారం గోదావరిఖనిలో తారా ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్, అధ్యక్షుడు సంకె రాజేశం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రాంతం 11 జిల్లాల్లో కోల్బెల్ట్ వివిద రంగాల్లో సేవలందించని వారికి అవార్డులు ప్రధానం చేశారు. శ్రీరాంపూర్ సింగరేణి ప్రాంతానికి చెందిన సీనియర్ రిపోర్టర్, తెలంగాణా ఉద్యమ కారుడు, సామాజిక సేవా కార్యకర్తగా భాస్కర్ల రాజేశంను గుర్తించి నల్ల వజ్రం పురస్కారం–2026 అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డును జాతీయ ఎస్సీ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ వడ్డెపెల్లి రాంచందర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామిల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ల రాజేశం మాట్లాడుతు.. 30 సంవత్సరాలుగా శ్రీరాంపూర్ సింగరేణి ఏరియాలో రిపోర్టర్గా సేవలందిస్తున్నాని, తెలంగాణా ఉద్యమం, సకళజనుల సమ్మె, జేఏసీ కోకన్వీనర్ గా సేవలందించిన తనను గుర్తించి తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సంకె రాజేశం నల్ల వజ్రం పురస్కారం అవార్డు ప్రధానం చేయడం పట్ల సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. నల్ల వజ్రం పురస్కారం అవార్డు పొందిన రాజేశంను టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్రెడ్డి, ఉపాధ్యక్షుడు బండి రమేష్, కళాకారుడు గజ్జెల్లి రాజలింగులు అభినందించారు.

# రంగయ్యచెరువు పనులపై కాంగ్రెస్‌కు డెడ్‌లైన్



▶▶నెల రోజుల్లో కాలువలు పూర్తి చేయాలి... ▶▶లేనిపక్షంలో రైతుల తిరుగుబాటు తప్పదు.... ▶▶నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్

**నల్లబెల్లి, నేటిధాత్రి:** రంగయ్యచెరువు ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాలువల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు. నెల రోజుల్లో పనులు పూర్తి చేయకపోతే రైతుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.నల్లబెల్లి మండలం రుద్రగూడెం వద్ద రంగయ్య చెరువు కాలువల పనులు పూర్తి చేయాలని రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ నిరసనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపగా, పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో గోదావరి జలాలను నర్సంపేట ప్రాంతానికి తీసుకువచ్చి రంగయ్య చెరువుకు 3.5 టీఎంసీల నీటిని తరలించే ప్రాజెక్టును రూపొందించామని తెలిపారు. ప్రాజెక్ట్ పనుల్లో 87 శాతం పూర్తయినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేళ్లుగా మిగిలిన పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సుమారు 32,500 ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ పూర్తికాకపోవడంతో నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల 68



గ్రామాల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాలువల నిర్మాణం, మరమ్మతుల కోసం రూ.40 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని ఖర్చు చేయకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తోందన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాజెక్ట్‌పై సమీక్ష కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కాలువల పనులను పూర్తి చేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మిగిలిన పనులు నెల రోజుల్లో పూర్తి చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి సహా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు తక్కల్లపెల్లి రవీందర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్ ,శానబోయిన రాజ్ కుమార్, నాయకులు గందె శ్రీనివాస్ గుప్తా, మామిళ్ల చిన్న మోహన్ రెడ్డి, చిట్యాల సీతారాం రెడ్డి, సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, పులి రమేష్ గౌడ్, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొందల గడ్డగా మారనున్న పెగడపల్లి గ్రామం



▶▶సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కి భూములు ఇవ్వడమే మా శాపమా

▶▶వింత వ్యాధులతో బాధపడుతున్న గ్రామస్తులు

▶▶కాలుష్య సమస్యలపై పెగడపల్లి గ్రామస్తుల ఆందోళన

**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి ఆనుకొని ఉన్న సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి వెదజల్లుతున్న కాలుష్యం వల్ల వింత వ్యాధులతో బాధపడుతున్నామని గ్రామ ప్రజలు వాపోయారు. పెగడపల్లి గ్రామ ప్రజలు సాగు చేస్తున్న వ్యవసాయ భూములను పవర్ ప్లాంట్ నిర్మాణంలో కోల్పోయి దుర్భర జీవితాన్ని గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం వల్ల తమ బతుకులు మారుతాయని,యువకులకు ఉద్యోగ అవకాశాలు కలిసి వచ్చి గ్రామ అభివృద్ధి చెందుతుందనే ఆశ నిరాశైందని నిరుత్సాహ పడుతున్నారు.థర్మల్ పవర్ ప్లాంట్ నుండి వెలువడే కాలుష్యం (బొగ్గు దహనం) వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.గాలిలో కలిసే ధూళి, సూక్ష్మ కణాలు,సల్ఫర్ డయాక్సైడ్,నత్రజని ఆక్సైడ్ల వల్ల అస్తమా,ఊపిరితిత్తుల



వ్యాధులు,క్యాన్సర్,గుండెపోటు వంటి ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని,ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు,గర్భిణీ స్త్రీలపై ఎక్కువగా ప్రభావితం చూపుతున్నాయని అన్నారు. ఇప్పటికే ప్లాంట్ లో 1200 మెగావాట్ల ఉత్పత్తి జరుగుతుండగా అదనంగా మరో 900 మెగావాట్ల కొత్త యూనిట్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి.మరో ప్లాంట్ పూర్తయితే భవిష్యత్తులో గ్రామానికి మరింత కాలుష్యం,శబ్ద సమస్యలు,ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోయారు.ఈ నేపథ్యంలో పెగడపల్లి గ్రామ ప్రజలు ఆదివారం ఒకచోట సమావేశమై వారి గ్రామ పరిస్థితిపై చర్చించి ప్రజల ఆరోగ్యం,గ్రామ భవిష్యత్తు రక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలోనే గ్రామ ప్రజలందరూ కలిసి సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన గేటు వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.ఈ ఆందోళన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.అదే విధంగా ప్లాంట్ వల్ల కలుగుతున్న తీవ్ర కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని పెగడపల్లి గ్రామ ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి సరైన పునరావాసం రీహాబిలిటేషన్,రీసెటిల్మెంట్ ప్యాకేజీ అందించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గ్రామ ప్రజల సమస్యలను అధికారులు,ప్రభుత్వం వెంటనే పరిశీలించి, కాలుష్యం తగ్గించే చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తగిన నిర్ణయాలు తీసుకోవాలని పెగడపల్లి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పరకాలలో ఆశ వర్కర్ ల భారీర్యాలీ




▶▶తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

**పరకాల,నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఆశవర్కర్ లకు సంబందించిన హామీలు ఏఒక్కటి నెరవేర్చలేదని మరియు అసెంబ్లీ సమావేశాలలో ఆశాలకు సంబంధించి ఎలాంటి చర్చ లేఖపోవడంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్టియు ఆశ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి మంజుల ఆధ్వర్యంలో పట్టణంలో పరకాల,నడికూడా మండలాల పరిధిలోని ఆశ వర్కర్లతో కలిసి అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ కూడలి వరకు నల్ల బ్యాడ్జిలు ధరించి భారి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారం వేతనం 18వేలు చెల్లించాలని ఉద్యోగ భద్రత,ప్రమాధ భీమా,1000 మంది జనాభాకు ఒక ఆశాను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యాడ ప్రేమలత,పిహెచ్సీ అధ్యక్షురాలు సునీత, రమాదేవి, లావణ్య, శైలజ, అని తస్వప్ప, విజయ, సుజాత, పి.సునీత ,వనమాల,కవిత,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాథమెటిక్స్ పోటీల్లో అక్షర స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**గ్రాండ్ ఛాంపియన్‌గా మోక్ష, ప్రథమ శ్రేణిలో యశోవర్ధన్**



**నర్సంపేట, నేటిధాత్రి:** హైదరాబాద్‌లో నిర్వహించిన బ్రెయిన్ డీ మాథమెటిక్స్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో అక్షర ద స్కూల్ విద్యార్థులు మంకు మోక్ష, మంకు యశోవర్ధన్ రెడ్డి ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో మోక్ష అద్భుత ప్రదర్శనతో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకోగా, యశోవర్ధన్ రెడ్డి ప్రథమ శ్రేణి సాధించారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ఏ. వనజ విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. జ్యోతి, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ జి. భవాని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉత్సాహంగా జిల్లా స్తాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స

**జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలనుసారం, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల బాలికలకు స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపికల ను స్థానిక అంబేద్కర్ స్టేడియం లో ఉత్సాహంగా నిర్వహించడం జరిగినది. అన్ని మండలాల కి చెందిన బాల బాలికలకు ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 ఇ 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ అను తొమ్మిది రకముల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిబ కనబర్చిన 10 మంది బాలురను, 10 బాలికలను రాష్ట్ర స్థాయి లో జరిగే ఎంపికలకు పంపబడును అని జిల్లా యువజన క్రీడల అధికారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిర్ర రఘు తెలియచేసారు.

# గర్భ కోశ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**



**గణపురశీ, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోగర్భ కోశ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వ్యాక్సినేషన్ ప్రక్రియను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక మాట్లాడుతూ 2011 ఫిబ్రవరి 01, ఫిబ్రవరి నా1 2012 మధ్యకాలంలో జన్మించిన వారు మాత్రమే వ్యాక్సినేషన్ వేసుకోవడానికి అర్హులని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు వ్యాక్సినేషన్ మేడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. మొదటిరోజు పది మందికి వ్యాక్సియేషన్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం ఎల్ హెచ్ పి సుచరిత సూపర్వైజర్ ఎస్ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ మడికొండ వేణు, ఎల్టి రజిత, డీఈఓ శ్రీలత ఏఎన్ఎంలు రజిత, సుజాత స్వర్ణలత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ రాస్తారోకో.




**కారేపల్లి, నేటిధాత్రి:** ఆశా వర్కర్స్ చలో హైదరాబాద్ సందర్భంగా అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి హైదరాబాదు ఏ ఒక్క ఆశ వర్కర్ వెళ్లకుండా గృహాలు పోలీస్ స్టేషన్ల వద్ద పోలీసులు నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చెప్పుకుంటున్నట్లు ప్రజాపాలన కిందకు రాదని ప్రజాస్వామికంగా వ్యవహరించడమే అవుతుందని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర విమర్శించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ అధ్యక్షతన జరిగిన రాస్తారోకోని ఉద్దేశించి నరేంద్ర మాట్లాడుతూ అందరికీ తనను కలిసేందుకు అనుమతి ఇస్తానని సమస్యలు వింటానని పరిష్కరిస్తానని ఎందుకంటే ఇది ప్రజల పాలన అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలు చర్చకు పెట్టాలని వివిధ రంగాల కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి ఎవరు హైదరాబాద్ రాకుండా పోలీసులను ఉపయోగించి నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అనిత్యం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రజా ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న ఆశ వర్కర్స్ తమ సమస్యల పరిష్కరించాలని హైదరాబాద్ వెళితే సమస్యలు పరిష్కరించకపోగా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారని అయినా ఎక్కడ వెరవకుండా ఆశ వర్కర్స్ పోరాడారని వారు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కావని కనీసమైన హక్కులని 18 ఫిక్స్ వేతనం ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ గత సమ్మె కాలపు హామీలు నెరవేర్చడం కార్మికులుగా గుర్తించాలని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వంటి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ధర్నాకు చాలా రోజుల ముందుగానే ఇచ్చినప్పటికీ పీహెచ్సీ స్థాయి నుంచి దశల వారి ఆందోళన చేస్తూ తమ సమస్యలు విన్నవించుకుంటున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన ప్రభుత్వం కళ్ళు ఉన్న కబోదిలా నటిస్తూ చెవిటివాని ముందు శంఖం ఊదినట్టుగా వ్యవహరిస్తూ ఆశా లను మోసం చేస్తున్నదని సమస్యలు పరిష్కరించే ఉద్దేశం లేకనే మహిళలని చూడకుండా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సమ్మెలోకి వెళ్లే పరిశుద్ధాక తెచ్చుకోవటానికి నరేంద్ర హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వాంకుడోత్ కమల ఉపాధ్యక్షురాలు జంగా కళ్యాణి సరస్వతి చంద్రమ్మ దేవి మేదరి కుమారి పద్మ భారతి అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు



**మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదు... సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత...సీపీ అంబర్ కిషోర్ ఝా**

**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల కేంద్రంలోని దుబ్బ పల్లి ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కల్పించి కంటి పరీక్షలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు చేపట్టిన“అరైవ్ అలైవ్ ఫేజ్–3” కార్యక్రమంలో భాగంగా సోమవారం జైపూర్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన“అరైవ్ అలైవ్”కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డుభద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు,కంటి వైద్య శిబిరాలు,ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి



హాజరైన యువకులు, కార్మికులు,విద్యార్థులు రోడ్డు భద్రతపై తెలుసుకున్న విషయాలను తమ గ్రామాలు,కాలనీలు, స్నేహితులు,కుటుంబ సభ్యులకు,సహచరులకు తెలియజేసే దూతలుగా మారాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించేలా చైతన్యవంతం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరిస్తూ,వారి భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి సమయంలో డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్డుపై నడిచే వారిని గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. కనీస జాగ్రత్తలు పాటిస్తే రోడ్డుప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతో రామగుండం కమిషనరేట్‌ను ప్రమాదరహిత ప్రాంతంగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,జైపూర్ సీఐ నవీన్,చెన్నూర్ టౌన్ సీఐ బన్సీలాల్,చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ,జైపూర్ ఎస్సై రాజశేఖర్,శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్,భీమారం ఎస్సై రాజేందర్ పోలీస్ అధికారులు,సిబ్బంది,ప్రజలు యువత పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి పీడీఎస్‌యూ నివాళులు




**నర్సంపేట,నేటిధాత్రి:** నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల త్యాగాలు యువతకు ఆదర్శమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు యుద్ధాలను ప్రోత్సహిస్తూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్నాయని ఖండించారు. ఇరాన్, పాలస్తీనా దేశాలపై జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. దేశంలో ధరల పెరుగుదల, విద్యా రంగ ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. విద్యార్థులు, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నవీన్, రూప్ పాల్, అనీష్, దీపక్, సామి, శ్రీ ఆచార్య, లక్కీ, సోనీ, అద్విత తదితరులు పాల్గొన్నారు.

# కాన్కూర్ లో టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో జల సంరక్షణ చర్యలు



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలంలోని కాన్కూర్ అటవీ ప్రాంతంలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో సోమవారం జల సంరక్షణ చర్యలు చేపట్టారు. టీజీ ఎఫ్ డీసీ కి చెందిన నీలగిరి ప్లాంటేషన్ మధ్యలో ఉన్న వాగులో రెండు చోట్ల నీటి ఊటలను గుర్తించి ఉపాధి హామీ కూలీల సహాయంతో నీరు నిల్వ ఉండే విధంగా పూడిక తొలగించి అడ్డుకట్టలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో, ప్లాంటేషన్ లలో ఈ వేసవిలో నీటి వృధాను అరికట్టి జల సంరక్షణ చర్యలు చేపడుతూ ఈ ప్రాంతంలో సంచరించే వన్యప్రాణుల దాహార్తిని తీర్చడానికి ఈ నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# చట్టబద్ధమైన విధానం లోనే ప్రజలకు న్యాయం

**ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం -- ప్రతి సోమవారంప్రజాదివాస్ కార్యక్రమం**



**మొగులపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి 25 కేజీల బియ్యం అందజేత



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన అజంతా యూత్ అసోసియేషన్ తోలి అధ్యక్షుడు అయిన మిట్టపల్లి రమేష్ తల్లి మిట్టపల్లి సరోజన మరణించినారు. వారికి వాళ్ళ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి పార్టీ తరుపున 25కేజీ రైస్ అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్త శ్రీనివాస్, దాసరి రాములు, బి ఆర్ ఎస్ పార్టీ 2వ వార్డ్ మెంబర్ బానోత్ మధుకర్, రత్నం రాజు,భీష్మచారీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు...

**రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు 18 మంది ఎంపిక...**



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ



నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహ గౌడ్, కొమరగౌని వెంకటేష్ గౌడ్, బెజగం కేశవులు, లీలానంద్ గౌడ్, గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం గౌడ్, పుట్ట శ్రీకాంత్ గౌడ్, గఫూర్, నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధామని, ఒలంపిక్స్ లోను ప్రాధాన్యతను సంతరించుకున్న అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగు లు వేయడం అభినందనీయమని అన్నారు. లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చమొల్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టిపిపి ముందు ఆగిన లారీలతో పొంచి ఉన్న రోడ్డు ప్రమాదాలు



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టిపిపి పవర్ ప్లాంట్ వద్ద ఆగిన లారీలతో ప్రజలు రోడ్డు ప్రమాదల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోయారు. రోడ్డుపై గుంతలు ఏర్పడి,అక్కడే నిలిచిన మట్టి, దుమ్ము,ధూళి వాహనదారుల కళ్ళల్లో పడి రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నమన్నారు. ఓవైపు పోలీస్ శాఖ వారు రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా లారీ డ్రైవర్లు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రయాణికులు కోరుతున్నారు.

# నర్సంపేటలో మెగా జాబ్ మేళా నిర్వహణకు సన్నాహాలు

▶▶శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వినయ్ రెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వినయ్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. యువశక్తికి దిశానిర్దేశం చేస్తూ, స్వావలంబన దిశగా ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని తెలిపారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే విధంగా ఈ మెగా జాబ్ మేళాను ప్రజా ఉద్యమంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# భారత సైన్యంలో అగ్ని వీరుగా చేరుటకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

▶▶గణపురం ఎస్సై బి అశోక్



▶▶ప్రతి విషయానికి కనీసం 33% మార్కులు తప్పనిసరి. అర్హతలు:

▶▶వయస్సు: 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలి.

▶▶ఎత్తు: ప్రాంతానుసారం నిర్దేశిత ప్రమాణాలు వర్తిస్తాయి.

▶▶ఛాతి కొలత: కనీసం 77 సెం.మీ (విస్తరణతో 82 సెం.మీ వరకు).

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం 29.03.202 దేశ రక్షణలో భాగస్వాములు కావాలంటే ఇండియన్ ఆర్మీలో చేరండి. భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం 2027 రిక్రూట్మెంట్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయనిఅర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్. భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం రిక్రూట్మెంట్ 2027 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందని, ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ (www.joinindianarmy.nic.in) ద్వారా ఫిబ్రవరి 2026 నుండి 01 ఏప్రిల్ 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, పరీక్షల తేదీలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం పై అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. విద్యా అర్హతలు: అభ్యర్థులు 10వ తరగతి / మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి్ 5 ప్రధాన విషయాలలో మొత్తం 45% మార్కులు ఉండాలి.

# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి



▶▶గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన... ▶▶సైబర్ అవగాహనపై చైతన్యపరచేలా శిక్షణ



**పాటన్‌చెరు, నేటిధాత్రి:** సైబర్ నేరాలను నివారించడానికి అవసరమైన జ్ఞానాన్ని సమకూర్చుకుని, అవగాహనతో డిజిటల్ మోసాలని అధిగమించాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సైబర్ నిపుణులు సూచించారు. సైబర్ భద్రతపై మరింత అవగాహనను సమాజంలో వ్యాప్తిచేయగల బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. గీతంలోని సైబర్ స్పేసుపై అవగాహన, బాధ్యతాయుతమైన కార్యక్రమం (స్పార్క్



క్లబ్) విద్యార్థుల కోసం 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సు'ను సోమవారం నిర్వహించారు. దీనిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాదుకు చెందిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ స్వల్ప వ్యవధి శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి.హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్)కు చెందిన శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది వంటి నిపుణులు పాల్గొని, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, ఆసక్తికరమైన, ప్రయోగాత్మక శిక్షణా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. బాధ్యతాయుతమైన ఆన్ లైన్ ప్రవర్తనను నిపుణులు ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఎలాంటి హానికరమైన లేదా అనైతిక డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఏదైనా ఆన్ లైన్ మోసం జరిగిన వెంటనే సైబర్ నేరాల జాతీయ హెల్ప్ లైన్ 1930లో కానీ, లేదా cybercrime.gov.in ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సైబర్ పరిశుభ్రతపై అవగాహన, పాస్ వర్డ్ నిర్వహణ, ప్రామాణీకరణ ఉత్తమ పద్ధతులు, ఈ-మెయిల్, మెసేజింగ్, సోషల్ మీడియా ప్లాట్ ఫారాల సురక్షిత వినియోగం వంటి కీలక అంశాలను సృజిస్తూ, 'సైబర్ హైజీన్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్'ను నిర్వహించారు. స్పార్క్ క్లబ్ ద్వారా తమ సమాజాలలో సైబర్ అవగాహనను వ్యాప్తిచేయడంలో చురుకుగా పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించారు. పరిశ్రమ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునే ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజోపయోగం కోసం ఉమ్మడి కార్యక్రమాలకు గల మార్గాలను అన్వేషించడానికి గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ లను సందర్శించాలని నిపుణులను సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఆహ్వానించారు. ఈ కార్యశాలను కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహించగా, అదే విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ సమన్వయం చేశారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించండి.

గ్రీవెన్స్ లో కలెక్టర్ కు రైతులవినతి.



**చిట్యాల, నేటిధాత్రి:** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామ పరిధిలోని భూమిలలో పైపులైన్స్, బావులు, మరియు చెట్లను కోల్పోతున్న భూనిర్వాసితులు మాకు నష్టపరిహారం ఇవ్వాలి అని సోమవారం రోజున గ్రీవెన్స్ లో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. అందుకు కలెక్టర్ వెంటనే స్పందించి 10 రోజులలో నష్టపరిహారం ఇప్పిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమం లో, రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పింగిలి శ్రీనివాస్ రెడ్డి, బిళ్ల సరోత్తం రెడ్డి, నర్సింహారెడ్డి, దువ్వల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడొద్దు.

▶▶మత్తు సేవిస్తే. జీవితం వినాశనమే....... ▶▶ఈగల్ టీం సీఐ ప్రసాద్.




**జడ్చర్ల, నేటిధాత్రి:** జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం.. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా.. సోమవారం హైదరాబాద్ ఈగల్ టీం సిఐ ప్రసాద్ మండలంలోని ఉడిత్యాల, మోతీ ఘనపూర్, కేతిరెడ్డిపల్లి, బాలానగర్ గ్రామాలలో.. ఈగల్ ఫోర్స్ తెలంగాణ డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఒకప్పుడు పట్టణాలలో ఉండే డ్రగ్స్ వాడకం క్రమంగా గ్రామాలకు పాకిందని.. దీనివల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నేటి యువత డ్రగ్స్ గంజాయి కి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. గ్రామాలలో మత్తు కోసం పేద ప్రజలు ఆల్ఫా జోలం కలిపిన మందు కల్లును తీసుకుంటున్నారని.. దానితో శరీరంలో నరాలపై తీవ్ర ప్రతాపం చూపుతోందన్నారు. దేశంలో 200 రకాల మత్తు పదార్థాలు ఉన్నాయన్నారు. మందు కల్లును తాగొద్దన్నారు. డ్రగ్స్ కు గంజాయికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ కు అలా పాటుపడి దేశంలో చాలామంది సెలబ్రిటీలు జీవితాలను నాశనం చేసుకున్నారని ఉదాహరించారు. తమ గ్రామాలలో మత్తుపదార్థాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లెనిన్, ఎక్సైజ్ ఎస్సై నాగరాజు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుకన్య, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఇనిస్పెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

▶▶జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ పట్టణానికి చెందినహాదాసరి ప్రవీణ్ కుమార్, దాసరి రమేష్ లు తమ తాతల నుండి వస్తున్న పట్టా భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, ఈ పొరపాటును సవరించి తనకు పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. కిష్టంపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో నిజామాబాద్ నుండి జగదల్పూర్ జాతీయ రహదారి 63 లోని కిష్టంపేట, భీమారం మధ్యలో ఉన్న జోడు వాగులపై నూతన వంతెన నిర్మించాలని కోరారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తనకు గిఫ్ట్ దస్తావేజు, న్యాయస్థానం డిక్రీ ద్వారా సంక్రమించిన భూమి పట్టాను కొందరు అక్రమంగా రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం అశోక్ రోడ్డు కు చెందిన పాలకుర్తి రమాదేవి తన భర్త పేరిట గల భూమిని ఆయన మరణించినందున తన పేరిట విరాసత్ చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ తలండి స్వరూపారాణి తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన భీమనపల్లి రామచంద్రం తనకు చెన్నూర్ మండలం బాబురావుపేట గ్రామ శివారులో గల భూమి ఆన్ లైన్ భూభారతి నందు అసైన్డ్ భూమిగా చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 6 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని, అనాథ పిల్లలను గుర్తించి వారిని తగిన వసతి గృహాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికులను గుర్తించి వారికి తగిన పారితోషకం ఇప్పించాలని, 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పాఠశాలలలో చేర్పించాలని, ఇటుక బట్టీల దగ్గర ఉండే పిల్లలకు పని దగ్గర ప్రదేశాలలో పాఠశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనాథ పిల్లలు, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయా వసతి గృహాలలో చేర్పించాలని, చైల్డ్ హెల్ప్ లైన్ కు అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి , అదనపు గిరిజన సంక్షేమ శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీలో భారీ చేరికలు



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా భీమిని మండలం నుండి తెలంగాణ జాగృతి పార్టీలో తెలంగాణ జాగృతి మంచిర్యాల యువజన విభాగం రాజశేఖర్ ఆధ్వర్యంలో యువకులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి పార్టీకి ఆకర్షితులై ఉత్సాహంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, ఎటకారి అజయ్, రాపల్లి తిరుపతి, ఎటకారి సత్తయ్య, పెసరి వినోద్, బొగ్గుల విక్రమ్, పెసరి అంజన్న, ఎటకారి శ్రీశైలం, కారుపాకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోకిల పరిధిలో డ్రగ్స్ కలకలం



ముగ్గురు వ్యక్తుల అరెస్టు

**శంకర్పల్లి, నేటిధాత్రి:** శంకర్ పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మాదకద్రవ్యాలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. మార్చ్ 29 ఆదివారము నాడు అందిన సమాచారం ఆధారంగా మోకిల పోలీసులు, ఎస్ఓటీ బృందం కలిసి నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. జన్వాడ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి, TS-10/EY-9191 నంబరు గల కారును తనిఖీ చేయగా, అందులో ప్రయాణిస్తున్న వారి వద్ద నుంచి సుమారు 39.72 గ్రాముల కొకైన్, కొద్దిపాటి గంజా, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు గోవా నుంచి కొకైన్ తెచ్చి హైదరాబాద్‌లో సరఫరా చేస్తూ, పార్టీలలో వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వారిపై చీణూూ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఇందిరమ్మ కాలనీలో సబ్ కలెక్టర్ పర్యటన



**తాండూర్, నేటిధాత్రి:** తాండూర్ మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ సోమవారం సందర్శించారు. 2007లో పట్టాలు ఇచ్చినా.. రోడ్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నామని లబ్ధిదారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తమకు తక్షణమే న్యాయం చేయాలని కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్.. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, సర్పంచ్ ఆకుల వెంకటేష్, తహశీల్దార్ జ్యోష్ణ, ఎంపిడివో శ్రీనివాస్, విద్యుత్ ఏఈ జాన్ ఆర్ ఐ ఏజజోద్దీన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ హజ్ యాత్రికుల టీకా కార్యక్రమంలో పాల్గొన్నారు



**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, సోమవారం మధ్యాహ్నం జహీరాబాద్ పట్టణ పరిధిలోని గౌరీ ప్యాలెస్‌లో మౌజాన్ గౌస్ నాయకత్వంలో 70 మంది హజ్ యాత్రికుల కోసం నిర్వహించిన టీకా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హజ్ యాత్రకు వెళ్లే ప్రతిఒక్కరూ క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని, మన దేశం, తెలంగాణ రాష్ట్రం సుసంపన్నంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. ఆయనతో పాటు జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనస్, కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ జమీల్, మోబిన్, ఆఫీస్ సుబేదార్ మహమ్మద్ బాసిత్, మత పెద్దలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు

**ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ**



హైదరాబాద్, నేటిధాత్రి:
గిగ్ వర్కర్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. గిగ్ వర్కర్ల బిల్లును కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ లో ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి వివేక్.. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామని అన్నారు. గిగ్ వర్కర్లతో స్వయంగా మాట్లాడి డ్రాఫ్ట్ బిల్లు రెడీ చేశామని అన్నారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల డ్రాఫ్ట్ బిల్లుపై కంపెనీలతో 5 సార్లు మీటింగులు పెట్టామని...చట్టం తీసుకొస్తే కంపెనీలకు ఎలాంటి నష్టం ఉండదని వివరించామన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అండగా స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామన్నారు వివేక్. మొదటిసారి తప్పు చేస్తే రూ. 50 వేలు, రెండోసారి రూ. లక్ష, మూడోసారి తప్పు చేస్తే రూ. లక్షా 50 వేలు పెనాల్టీ విధిస్తామని స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫిర్యాదుల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గిగ్ కార్మికుల రిజిస్ట్రేషన్, పర్యవేక్షణకు 'సామాజిక భద్రత , సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేస్తారు. ఇందులో మహిళలు, దివ్యాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. ప్లాట్‌ఫాం ఆధారిత కార్మికులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐడీ) కేటాయిస్తారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి అందుతాయి. అగ్రిగేటర్లు (సంస్థలు) జరిపే లావాదేవీల నుంచి 1శాతం నుంచి 2 వరకు నిధులను సేకరించి, వాటిని సంక్షేమ నిధికి జమ చేస్తారు. ఈ నిధిని కార్మికుల బీమా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ , పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలకు ఉపయోగిస్తారు. యాజమాన్యాలకు, కార్మికులకు మధ్య వచ్చే తగాదాలను పరిష్కరించేందుకు బలోపేతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు. ఇబ్బందుల నివారణకు ఫ్లాట్‌ఫాం స్థాయి కమిటీలు పనిచేస్తాయి. కార్మికులను పనిలో నుంచి తొలగించినా లేదా పేమెంట్లు ఆపేసినా.. తక్షణమే ఫిర్యాదు చేసేందుకు 'ఫ్లాట్‌ఫాం స్థాయి కమిటీలు' జిల్లా స్థాయి అధికారులతో కూడిన యంత్రాంగం ఉంటుంది.

ఇంతకాలం యాప్ కంపెనీలు ఏ ప్రాతిపదికన ఆర్డర్లు ఇస్తున్నాయి, పేమెంట్లు ఎలా లెక్కిస్తున్నాయి అనే దానిపై స్పష్టత ఉండేది కాదు. ఇకపై యాప్ కంపెనీలు ఇష్టమొచ్చినట్లు రేట్లు తగ్గించడం, కార్మికులను ఇబ్బంది పెట్టడం కుదరదు. కార్మికులకు ఇచ్చే పేమెంట్లలో పారదర్శకత ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలకు జరిమానాలు విధిస్తారు.

# అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం లిలి'హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు'లిలిను ప్రవేశపెట్టింది. సభలో చర్చ అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేశారు. గత సోమవారం రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన ఈ బిల్లు, మతం, కులం, లింగం, భాష, జన్మస్థలం, నివాసం, అశక్తత, తెగలు వంటి అంశాల ఆధారంగా సమాజంలో విద్వేషం, అశాంతి, ఉద్రిక్తతలు రేకెత్తించే ప్రసంగాలు, రచనలు, సోషల్ మీడియా పోస్టులు వంటి చర్యలను అరికట్టడమే లక్ష్యంగా తీసుకువచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ చట్టం ప్రకారం విద్వేషపూరిత ప్రసంగాలు లేదా రెచ్చగొట్టే ప్రకటనలు మొదటిసారి రుజువైతే ఏడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా, అదే నేరం పునరావృతమైతే పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించే అవకాశం ఉంటుంది. అంతేకాదు, ఈ నేరాలను నాన్-బెయిలబుల్ కేటగిరీలో చేర్చే ప్రతిపాదన ఉండటం గమనార్హం. ఇటీవలి కాలంలో ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలపై ద్వేషపూరిత ప్రచారం పెరుగుతోందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలో సమూహాలు, సభలు, సమావేశాలు, డిజిటల్ వేదికలు, ముద్రిత, ఎలక్ట్రానిక్ ప్రచార మాధ్యమాల ద్వారా మతం, జాతి, కులం, వర్గం, స్త్రీ-పురుష, లైంగికత, భాష, జన్మస్థలం, నివాసం, అశక్తత వంటి అంశాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు, కంటెంట్‌ను అరికట్టేందుకు ఈ బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది.

ఈ బిల్లులో భాగంగా అసభ్యకర, విద్వేషపూరిత లేదా సామాజిక అశాంతి రేకెత్తించే కంటెంట్‌ను తొలగించాలంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫార్ములు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, సర్వీస్ ప్రొవైడర్లకు అధికారిక నోటీసులు ఇవ్వగల అధికారాన్ని కూడా అమలు యంత్రాంగానికి కల్పించనున్నారు. దీంతో ఇకపై సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం, రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, సమూహాల మధ్య విద్వేషం పెంచే ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు కఠిన శిక్షలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిస్తోంది.

అయితే ఈ బిల్లుపై ప్రతిపక్ష బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ బిల్లు అత్యంత ప్రమాదకరం. ఇది ప్రజాస్వామ్య హక్కులను హరించేలా ఉంది. ఆధారాలు లేకున్నా అరెస్టులు చేసేలా బిల్లులో నిబంధనలు ఉన్నాయి. చట్టాలు ప్రజల రక్షణ కోసం ఉండాలి గానీ, ప్రజల గొంతు నొక్కేందుకు కాదు'' అని విమర్శించారు. ఇలాంటి చట్టాన్ని తీసుకురావడానికి ముందు హౌస్ కమిటీ వేయాలని, విస్తృత చర్చ జరగాలని డిమాండ్ చేశారు.

ఆయన మరింతగా మాట్లాడుతూ, "ఈ బిల్లులోని సెక్షన్ 4 ప్రజాస్వామ్యానికి డెత్ వారెంట్ లాంటిది. రాజకీయ కక్షసాధింపుల కోసం, విమర్శకులను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ చట్టం తీసుకొస్తున్నారు" అంటూ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు.



# మహిళలు ఈ నేల నుండి ఇస్రో వరకు అన్ని రంగాల్లో

# మహిళలు రాణిస్తున్నారు ,,డా"నైనా జైస్వాల్



- కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే..క్రీడాకారిణి నైనా జైస్వాల్
- అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళామణుల కేరింతలతో పులకించిన పద్మశాలి భవనం..
- వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ మణులకు ఉత్తమ పురస్కారాలు
- సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూత లూగించిన ఏబిపిఎస్ మహిళా మణులు..

నారాయణగూడ (హైదరాబాద్), నేటిధాత్రి:
నారాయణగూడలో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మహిళా అధ్యక్షురాలు దుష్యంతల హోస్ట్‌గా వ్యవహరించి, సమగ్రంగా కార్యక్రమాన్ని నడిపించారు. ఆమె నాయకత్వంలో జరిగిన ఈ వేడుకలు సంఘంలోని మహిళల ఐక్యతను, ప్రతిభను ప్రతిబింబించాయి.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, యువతలో అత్యంత ప్రేరణనిచ్చే వ్యక్తిత్వంగా నిలిచిన నైనా జైస్వాల్ హాజరైనారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకుంటూ మహిళలు, ముఖ్యంగా యువత తమ లక్ష్యాల సాధనలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. "కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే" అని ఆమె పేర్కొన్నారు.

తన ప్రసంగంలో మహిళల సాధికారత, స్వయం విశ్వాసం, విద్య యొక్క ప్రాముఖ్యతపై విశేషంగా ప్రస్తావించారు. యువత తమ సామర్థ్యాలను గుర్తించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాల్‌ను ఒక అవకాశంగా తీసుకుని ముందుకు సాగాలని ఆమె ప్రేరణాత్మకంగా వివరించారు. ఆమె చెప్పిన ప్రేరణాత్మక సూక్తులు సభలోని అందరినీ ఆకట్టుకుని, ముఖ్యంగా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. విద్య, వైద్యం, సామాజిక సేవ, మీడియా తదితర రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ అనుభవాలను పంచుకుని, సమాజంలో మహిళల పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా మణులకు సన్మానంతో పురస్కారాలు అందజేశారు



ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు తమకు ఎంతో ప్రేరణనిస్తాయని, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయని తెలిపారు. సంఘం తరఫున మహిళల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు.

మహిళల సాధికారతకు అంకితభావంతో పనిచేస్తున్న అఖిల భారత పద్మశాలి సంఘం నిర్వహించిన ఈ మహిళా దినోత్సవ వేడుకలు సమాజంలో సానుకూల మార్పులకు దారి తీసేలా నిలవాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని కార్యక్రమం ముగింపులో ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఇది మరపురాని అనుభూతిని అందించింది. ఈ సందర్భంగా క్రీడాకారిణి నైనా జైస్వాల్ ను,ఆమె తల్లి (భాగ్యలక్ష్మి)గార్లను మహిళా మణులు ఘనంగా సత్కరించారు .చిన్నారి కందగట్ల శ్రీనిధి చేసిన భారత నాట్యం అందరినీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటక రూప, గ్రేటర్ అధ్యక్షురాలు పొరండ్ల శారద, ఏబిపిఎస్ ఉప అధ్యక్షురా లు బసాని పద్మ, కోశాధికారి మిరియాల విశ్వరేఖ, కార్యదర్శులు పొట్టబత్తిని అరుణ, వై.వాణి,కృష్ణ సంతోషి, గడ్డం కీర్తన, ఐటిపాముల స్రవంతి, టీపి పిఎస్ స్టేట్ ప్రధాన కార్యదర్శి బొమ్మ ప్రవల్లిక, వర్ణలీల, వెంగళ పద్మ, వంగరీ స్వర్ణలత, డాక్టర్ సమత, అమరావతి, పోచం సుజాత,యశోద వంగ,చిలుకూరి మాధవి, పులి భువనేశ్వరి,

# కాగ్ రిపోర్టుతో కాంగ్రెస్ సర్కార్ ఆర్థిక డొల్లతనం బట్టబయలు

హైదరాబాద్, నేటిధాత్రి ప్రతినిధి:
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక క్రమశిక్షణ పూర్తిగా గాడి తప్పిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక స్పష్టం చేసిందని బీఆర్ఎస్ వర్గాలు తీవ్రస్థాయిలో విమర్శించాయి. బడ్జెట్‌లో చెప్పేది ఒకటి, ఆచరణలో చేసేది మరొకటి అనే అంశాన్ని కాగ్ నివేదిక కుండబద్దలు కొట్టిందని, ఇది రేవంత్ సర్కార్‌కు చెంపపెట్టు లాంటి నివేదికగా నిలిచిందని పేర్కొన్నాయి.

రాష్ట్ర సంక్షేమం, సాగునీటి రంగం, ఆదాయ వనరుల పెంపు, అప్పుల వినియోగం, బడ్జెట్ అమలు, రెవెన్యూ నియంత్రణ --- ఈ ప్రతి అంశంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని కాగ్ నివేదిక ద్వారా తేటతెల్లమైందని విమర్శించాయి. తాము ప్రభుత్వ పనితీరుపై ఇంతకాలం లేవనెత్తిన అంశాలనే కాగ్ కూడా తన నివేదికలో ప్రస్తావించిందని స్పష్టం చేశాయి.

### బడ్జెట్ అంచనాలు ఆకాశంలో... ఖర్చులు నేలమీద

2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలు, వాస్తవ ఖర్చుల మధ్య భారీ అంతరం ఉందని కాగ్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 2,21,242 కోట్ల బడ్జెట్ అంచనాలు చూపగా, వాస్తవంగా జరిగిన మొత్తం ఖర్చు రూ. 1,67,804 కోట్లు మాత్రమేనని తెలిపారు. అంటే ప్రభుత్వం తానే రూపొందించిన బడ్జెట్ లక్ష్యాల్లో కేవలం 76 శాతం మాత్రమే అమలు చేయగలిగిందని విమర్శించారు.

అలాగే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ విషయంలో రూ. 2,20,945 కోట్లు అంచనా వేయగా, వాస్తవ ఖర్చు రూ. 1,77,224 కోట్లు మాత్రమే నమోదైందని, అంటే 80 శాతం మాత్రమే చేరుకుందని తెలిపారు. "వాస్తవానికి దగ్గరగా, ప్రణాళికాబద్ధమైన బడ్జెట్" అని ఆర్థిక మంత్రి చేసిన వ్యాఖ్యలకు ఇది పూర్తి విరుద్ధమని, కాగ్ నివేదికతో ఆ ప్రచారం పూర్తిగా బట్టబయలైందని ఆరోపించారు.

### రెవెన్యూ సర్‌ప్లస్ రాష్ట్రాన్ని డెఫిసిట్ రాష్ట్రంగా మార్చిన కాంగ్రెస్

రాష్ట్రాన్ని రెవెన్యూ సర్‌ప్లస్ స్థితి నుంచి భారీ రెవెన్యూ డెఫిసిట్‌లోకి నెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శలు వెల్లువెత్తాయి. 2014-15లో రాష్ట్రానికి రూ. 368 కోట్ల రెవెన్యూ సర్‌ప్లస్ ఉండగా, 2023-24 నాటికి బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని రూ. 779 కోట్లకు పెంచిందని గుర్తుచేశారు.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 నాటికి రాష్ట్రాన్ని రూ. 9,420 కోట్ల రెవెన్యూ డెఫిసిట్‌లోకి నెట్టిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"కరోనా లేదు, పెద్ద నోట్ల రద్దు లేదు, ఆర్థిక అత్యవసర పరిస్థితి ఏదీ లేదు. మరి రెవెన్యూ డెఫిసిట్ ఎందుకు ఇంతగా పెరిగింది?" అని ప్రశ్నించారు.

### బడ్జెట్ నియంత్రణ కోల్పోయిన ప్రభుత్వం

కాగ్ నివేదిక ప్రకారం 7 పద్దులు, 2 అప్రోప్రియేషన్లలో కలిపి మొత్తం రూ. 31,229 కోట్ల అదనపు ఖర్చు జరిగినట్లు పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ ఆర్థిక నియంత్రణ పూర్తిగా దెబ్బతిన్నదనే స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు.

అదే విధంగా రెవెన్యూ సెక్షన్‌లో ప్రభుత్వం రూ. 40,453 కోట్లు కేటాయించి, వాస్తవంగా రూ. 50,978 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. అంటే రూ. 10,525 కోట్ల అధిక వ్యయం జరిగిందని, ఇది 21 శాతం అధిక ఖర్చు అని వివరించారు.

"బడ్జెట్‌లో మీరే చెప్పి, తర్వాత మీరే ఫాలో కాకపోతే దాన్ని పాలన అంటారా?" అని తీవ్ర విమర్శలు గుప్పించారు.

### అప్పులు పెరిగాయి... కానీ ఆస్తులు కాలేదు

కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన అప్పులను రాష్ట్రానికి ఆస్తులుగా మలచడంలో పూర్తిగా విఫలమైందని కాగ్ నివేదిక తేల్చి చెప్పిందని పేర్కొన్నారు. 2024-25 నాటికి రాష్ట్ర అప్పుల పరిమితిని +ూణాలో 32.80 శాతంగా లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, వాస్తవానికి అది 34.29 శాతానికి పెరిగి, మొత్తం అప్పులు రూ. 5,62,662 కోట్లకు చేరాయని వెల్లడించారు.

అలాగే 2023-24లో రూ. 38,334 కోట్లుగా ఉన్న రుణాలు, 2024-25 నాటికి రూ. 56,209 కోట్లకు పెరిగాయని తెలిపారు. అయితే ఈ భారీ రుణాల్లో గణనీయమైన భాగం మూలధన పెట్టుబడులుగా మారలేదని విమర్శించారు.

రూ. 56,968 కోట్ల రుణాలకు గాను కేవలం రూ. 36,072 కోట్లు మాత్రమే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌గా వినియోగించారని, మిగతా నిధుల వినియోగం ప్రభుత్వ అసమర్థతను బయటపెట్టిందని పేర్కొన్నారు.

### రాష్ట్ర ఆదాయ వనరుల క్షీణతపై కాగ్ హెచ్చరిక

రాష్ట్ర సొంత ఆదాయ వనరుల సమీకరణలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని కాగ్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 2023-24లో రాష్ట్ర రెవెన్యూ రూ. 1,11,798 కోట్లు ఉండగా, 2024-25 నాటికి అది రూ. 1,09,233 కోట్లకు పడిపోయిందని తెలిపారు. అంటే సుమారు రూ. 2,565 కోట్ల తగ్గుదల నమోదైందని చెప్పారు.

అదే సమయంలో కేంద్ర పన్నుల వాటా మాత్రం రూ. 23,742 కోట్ల నుంచి రూ. 27,050 కోట్లకు పెరిగిందని, అంటే రాష్ట్రానికి కేంద్రం నుంచి ఆదాయం పెరిగినా, రాష్ట్ర సొంత ఆదాయం మాత్రం పడిపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు.

### ప్రత్యేకంగా:

వాహన పన్ను: రూ. 7,095 కోట్ల నుంచి రూ. 6,992 కోట్లకుస్టాంప్స్ , రిజిస్ట్రేషన్స్ ఆదాయం: రూ. 14,296 కోట్ల నుంచి రూ. 8,473 కోట్లకు
స్టేట్ ఓన్ టాక్స్ రెవెన్యూ: గణనీయంగా తగ్గుదల
ఈ పరిస్థితికి వ్యాపారం, రియల్ ఎస్టేట్, పరిశ్రమలపై ప్రభుత్వం తీసుకున్న విధ్వంసకర నిర్ణయాలే కారణమని ఆరోపించారు. 9 శాతం వృద్ధితో ట్రిలియన్ డాలర్ కల ఎలా సాధ్యం? 2024-25లో తెలంగాణ జీడీపీ వృద్ధి రేటు కేవలం 9 శాతం మాత్రమేనని కాగ్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం బడ్జెట్‌లో 10.6 శాతం వృద్ధి అంటూ ప్రకటించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తామని చెబుతున్నారని, కానీ ప్రస్తుత వృద్ధి రేటుతో అది అసాధ్యమని పేర్కొన్నారు.

### కాగ్ రిపోర్టులో బహిర్గతమైన ముఖ్యాంశాలు

**బడ్జెట్ అంచనాలు: రూ. 2,21,242 కోట్లు**
**వాస్తవ ఖర్చు: రూ. 1,67,804 కోట్లు**
**బడ్జెట్ అమలు: 76% మాత్రమే**
**రెవెన్యూ డెఫిసిట్: రూ. 9,420 కోట్లు**
**అదనపు ఖర్చులు: రూ. 31,229 కోట్లు**
**మొత్తం అప్పులు: రూ. 5,62,662 కోట్లు**
**రుణాలు: రూ. 56,209 కోట్లు**
**క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్: రూ. 36,072 కోట్లు మాత్రమే**
**సోషల్ వెల్ఫేర్ ఖర్చు: 37% మాత్రమే**
**జీడీపీ వృద్ధి: 9% మాత్రమే**

1 ట్రిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 93 లక్షల కోట్లు, 3 ట్రిలియన్ డాలర్లు అంటే రూ. 280 లక్షల కోట్లకు పైగా అవుతుందని, ఈ లక్ష్యాన్ని సాధించాలంటే వచ్చే 8 ఏళ్ల పాటు సగటున 20.7 శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధి సాధించాల్సి ఉంటుందని ఆర్థిక వర్గాలు గుర్తుచేస్తున్నాయి. కాగ్ నివేదికలో నమోదైన 9 శాతం వృద్ధితో ఈ లక్ష్యం సాధ్యం కాదని పేర్కొన్నారు.

### సంక్షేమం, సాగునీటిలో ఖర్చుల వైఫల్యం

ప్రభుత్వం సంక్షేమంపై పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, వాస్తవ ఖర్చులు చూస్తే అది కేవలం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. సోషల్ వెల్ఫేర్ కోసం రూ. 25,971 కోట్లు కేటాయించి, ఖర్చు మాత్రం కేవలం రూ. 9,721 కోట్లు మాత్రమే చేశారని, అంటే కేవలం 37 శాతం మాత్రమే వినియోగించిందని పేర్కొన్నారు.ఇది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల పట్ల ప్రభుత్వానికి ఉన్న "పెదవుల ప్రేమ" మాత్రమేనని, వాస్తవ నిబద్ధత కాదని విమర్శించారు.

### అదే విధంగా కాగ్ నివేదికలో:

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు .కాళేశ్వరం ప్రాజెక్టు
హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై బోర్డు ,మిషన్ భగీరథ
స్వచ్ఛ్ భారత్ మిషన్‌స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ , నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు వంటి కీలక రంగాల్లో భారీగా కేటాయింపులు చేసి కూడా వేల కోట్ల నిధులు ఖర్చు చేయకుండా వదిలేశారని పేర్కొన్నారు.

### "మాటలు మూరెడు... చేతలు చారెడు కూడా లేవు" కాగ్ నివేదికతోనైనా కళ్లు తెరవాలి: బీఆర్ఎస్

కాగ్ నివేదిక తర్వాత కూడా ప్రభుత్వం అదే ప్రచార రాజకీయాలు కొనసాగిస్తే ప్రజలు క్షమించరని బీఆర్ఎస్ వర్గాలు హెచ్చరించాయి.

"అప్పులు తెచ్చి కూడా ఆరు గ్యారంటీలు అమలు చేయలేని అసమర్థ సర్కార్ ఇది. రాష్ట్రానికి ఉన్న బలమైన ఆర్థిక పునాదులను ధ్వంసం చేసి తెలంగాణను దివాలా రాష్ట్రంగా మార్చొద్దు" అని ఆగ్రహం వ్యక్తం చేశాయి.

ప్రతీకార రాజకీయాలు, ప్రచార యాత్రలు, విమర్శలపై ప్రతివిమర్శలకే పరిమితమవకుండా... ప్రజలకు పనికొచ్చే పాలన, ఆర్థిక క్రమశిక్షణ, ఆదాయ వనరుల పెంపు, ప్రణాళికాబద్ధమైన ఖర్చులపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచించాయి.

# కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు వచ్చింది : సీఎం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు.

### ఎంపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి..!

దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు రేవంత్ రెడ్డి. రాజకీయంగా అవసరం ఉన్నప్పుడే సౌత్ ఇండియాను పట్టించుకోవడం లేదని.. ఇక నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు.

### రాజకీయ పార్టీల సమస్య కాదు..

ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

### త్వరలో క్యాన్సర్ పరీక్షలు..

రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని భరోసా కల్పించారు రేవంత్ రెడ్డి. పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.

### పోలికే లేదు..!

తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు రేవంత్. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు రేవంత్ రెడ్డి.

# పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

"వ్యతిరేక భావాలు ప్రేరేపించడం, సామాజిక సమగ్రతను దెబ్బతీయడం వంటి పదజాలానికి స్పష్టమైన న్యాయ పరిమితులు లేవు. దీని అర్థం అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ప్రాధాన్యత ఇస్తుందన్న మాట. అలా జరిగితే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే వర్గాలపై ఈ చట్టం ఆయుధంలా మారుతుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించినా వాటిని లిలి'ఫేక్ న్యూస్'లిలిగా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 'శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును గుర్తుచేస్తూ, "ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలి. విమర్శ, వ్యంగ్యం, విభేదం శిక్షార్హం కాదు" అని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు.

ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతం సృష్టించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉన్నప్పుడు, అదనంగా మరో చట్టం ఎందుకు?" అని ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పునఃపరిశీలించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999